| విశాఖ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| అనూరాధ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| జ్యేష్ఠా | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము |
| మూల | పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని | పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము | పుత్రుడు జన్మించిన ధన నష్టము, పుత్రిక జన్మించిన పితృ పక్షమునకు నకు హాని కలుగును | పుత్ర జననమైన సామాన్య దోషము పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని |
| పూర్వాషాఢ | స్వల్ప దోషము | స్వల్పదోషము | దోషము లేదు | స్వల్పదోషము |
| ఉత్తరాషాఢ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శ్రవణం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ధనిష్ఠ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శతభిషం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పూర్వాభాద్ర | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరాభాద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| రేవతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | తండ్రికి దోషం |

## దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

| దిక్కులు | దిక్కులను పాలించువారు | దిక్పాలకుల భార్యలు | దిక్పాలకుల వాహనములు | నివసించు పట్టణములు | ధరించు ఆయుధములు |
|---|---|---|---|---|---|
| తూర్పు | ఇంద్రుడు | శచీదేవి | ఏనుగు | అమరావతి | వజ్రము |
| ఆగ్నేయము | అగ్నిహోత్రుడు | స్వాహాదేవి | పొట్టేలు | తేజోవతి | శక్తి |
| దక్షిణము | యముడు | శ్యామలాదేవి | మహిషము | సంయమని | దండము |
| నైరుతి | నైరుతి | దీర్ఘాదేవి | నరుడు | కృష్ణాంగన | కుంతము |
| పడమర | వరుణుడు | కాళికాదేవి | మకరము | శ్రద్ధావతి | పాశము |
| వాయవ్యం | వాయువు | అంజనాదేవి | లేడి | గంధనవతి | ధ్వజము |
| ఉత్తరము | కుబేరుడు | చిత్రలేఖ | గుఱ్ఱము | అలకాపురి | ఖడ్గము |
| ఈశాన్యం | సాంబమూర్తి | పార్వతీదేవి | వృషభము | కైలాసము | త్రిశూలము |

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము



*దోషము పారద్రోలి – సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ – వాస్తు దోషము వున్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక – గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ట ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం – అటుకుల నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే. అనారోగ్య నివారణకు – విద్యాభివృద్ధికి – గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణకు, ఆరోగ్యమునకు – స్త్రీల ఆరోగ్యానికి, వేపచెక్కతో, ఆకస్మిక ఉపద్రవ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు .*

# సర్పదోషము

అగ్రభాగాన రాహువు అధో భాగాన కేతువు వుండి, మధ్యలో 6 గ్రహాలు ఉంటే అది సవ్యకాల సర్పదోషము. అగ్రభాగాన రాహువు వుండి మధ్యలో 7 గ్రహాలు ఉంటే అది అపసవ్యకాల సర్పదోషము. రాహుకేతువుల మధ్య 7 గ్రహాలు ఉంటే అది కాల సర్పదోషము లగ్నము లేక లగ్నాధిపతి బైటపడిన ఎడల ఈ దుర్యోగం భంగము చెందును. అంటే రాహుకేతువుల నుండి కుజుడు బైటపడి బలవంతుడై వుండిన పై రెండు దుర్యోగములు ప్రభావం తగ్గును. ఇక సర్పదోషమును జాతకచక్రమున నవాంశతో సహా దీనిని పరిశీలించి నిర్ణయించాలి.

**వివిధ స్థితి :** లగ్నము,లగ్నాధిపతి, రాజ్యాధిపతి, కర్మాధిపతి, లగ్నమునకు, రాజ యోగ గ్రహముల స్థితి రాహుకేతువులు జన్మలగ్నవశాత్, చంద్రలగ్నవశాత్, శుక్ర లగ్నవశాత్ ఏయే స్థానముల యందు వున్నారు. ఏ సమయంలో వున్నారు. అని పరిశీలించాలి. జన్మనక్షత్రమును ప్రధానంగా పరిశీలించాలి. పరిగణలోనికి తీసుకోవాలి. జాతకచక్రమందు వారి నియంత్రణా బలమును గ్రహించి సర్పదోష నిర్ధారణ చేయవలెను.

సవ్య, అపసవ్యకాల సర్పదోషము వంశానుగతముగా ప్రాప్తించును. దీని ప్రభావం వింశోత్తరీదశా కాలానికి మాత్రమే పరిమితమై ఉండదు. ఈ దోషములకు కాలపరిమితి లేదు. ఈ దోషములు జాతకచక్రమునందు పట్టిన స్థితిననుసరించి సామాన్య దుర్యోగము నుండి ప్రబలదుర్యోగము వరకు నిర్ణయింపవచ్చు. ఏయే భావాలకు, ఏయే యోగాలకు దీని వలన చెరుపు కలదో నిర్ణయించవచ్చు. మరణానంతరము కూడా జీవునిపై ఈ సర్పదోష ప్రభావములు వుంటాయి. మరణానంతరము అంతిమ (అగ్ని) సంస్కారములు లేకుండుట, అనాధ శవముగా మిగులుట, దుష్టమృతి, మరణానంతరము పాంచభౌతిక దేహం ముక్కచెక్కలగుట, దేహములోని ప్రధాన అవయములు లేక, అంతిమసంస్కారము జరుగుట. అయినవాళ్ళు, అధికారం కలవారు అపరకర్మలు చేయకుండుట, చనిపోయిన 3,4 రోజుల తరువాత అంతిమసంస్కారము జరుగుట, కర్మచేయవలసిన వారు దగ్గర లేక ఆ సమయమునకు పరాయివాళ్ళు అగ్ని సంస్కారము చేయుట, ఆప్తులు, అయినవారు, రక్తసంబంధీకులు దగ్గరలేని సమయంలోనూ సుదూర ప్రాంతముల యందు మరణము సంభవించుట మొదలగు దుర్యోగములు కలుగవచ్చు. (కాశీక్షేత్రమునకు ఇది వర్తించదు.) ఇటువంటి ప్రబల దుర్యోగములు సర్పగ్రహములైన రాహు, కేతువుల వలన సంభవించును. మరణానంతరము సైతం జీవునిపై, మృతశరీరంపై వీరి నియంత్రణా ప్రభావం ఉంటుంది.

కాలసర్పదోషము, అపసవ్యకాల సర్పదోష ప్రభావానికి కాలపరిమితి ఉంటుంది. సర్పదోష ప్రభావానికి కాలపరిమితి లేదు.

కాలసర్పదోషము, అపసవ్యకాలసర్పదోషము సాధారణమైన దుర్యోగాలు. నూటికి 80% జాతకాల్లో ఈ దోషం ఉంటుంది. శ్రీకాళహస్తిలో రాహు-కేతువుల పూజ చేయడం ద్వారా, నాగప్రతిష్ఠ చేయడం ద్వారా, రాహుకేతువులకు జపాలు చేయడం ద్వారా, గోపూజ చేయడం వలన ఈ దోషాలను అధిగమించవచ్చు. కానీ " సర్పదోషం" వేరు. దీని తీవ్రతను, దుర్యోగాలను జాగ్రత్తగా అంచనా వేయాలి. పగబట్టిన ప్రబల సర్పదోషం జాతకుని లేక

జాతకురాలిని రకరకాలుగా బాధిస్తుంది. బైటవాళ్లు ఎంత బాధ పెట్టినా దానికో మార్గాన్ని కనిపెడతాము. శక్తికొద్దీ ఎదిరించి వాళ్ళ పీడ వదిలించుకోగలుగుతాము. కానీ కడుపున పుట్టిన బిడ్డ అర్థంతరంగా మరణిస్తే ఇక కోలుకునే దేముంది. పగబట్టిన సర్పం కడుపున పుట్టి యుక్త వయస్సులో మరణించి తీవ్రవేదనను కలుగజేస్తుంది. పగవాడు చేయలేని, బాధించలేని విధంగా జాతకుణ్ణి బాధిస్తుంది. వంశాభివృద్ధి జరగదు. పున్నామనరకం నుండి తప్పించాల్సిన కొడుకు వివాహం వద్దంటాడు. కొన్ని సందర్భాలలో దురభ్యాసాలకు బానిసై ఇల్లు పట్టకుండా తిరుగుతాడు. చదువు, ఉద్యోగం ఉండదు. తల్లిదండ్రులను ఆగర్భ శత్రువులుగా చూస్తాడు. స్నేహితులు, దుర్వ్యసనాలు తప్ప మిగిలిన ప్రపంచం తెలియకుండా ప్రవర్తిస్తాడు. సక్రమంగా ఉన్న కొడుక్కి పెళ్ళి చేసి కోడలు ఇంటికి రావాలని ఎదురు చూసే వాళ్ళకు నిరాశే ఎదురవుతుంది. కోడలు కాపురానికి రాదు. కొడుకు బాధపడుతుంటాడు. ఇది చాలదు అన్నట్లుగా లేనిపోని ఆరోపణలు చేసి కొడుకుని, అత్తమామలను జైలుపాలు చేస్తుంది. కాపురానికి రాదు. విడాకులు ఇవ్వదు. ఎంతో ఘనంగా కూతురి పెళ్ళి చేస్తే అమ్మాయి మూడో రోజే ఇంటికి వస్తుంది. అల్లుడికి నపుంసకత్వం. వైవాహిక జీవితానికి పనికిరాడు. ఇదొక కారణం. ఇంకో సందర్భంలో అల్లుడు శాడిస్ట్ కావడం, మెంటల్ ఎఫెక్ట్స్ మొదలైనవి ఉంటాయి. కడుపునబుట్టి బాధించడం " సర్పదోషం" ప్రత్యేకత.

**ఈ సర్పదోషముల ప్రభావము వలన కలిగే కొన్ని దుష్ఫలితాలు.**

**మృత శిశువులను ప్రసవించుట**
**గర్భములోనే శిశివు మరణించుట**
**అంగవైకల్యంతో సంతానము కలుగుట**
**దయ్యపు పిల్లలు పుట్టుట**
**గర్భము నిలువక పోవుట**
**వీర్యకణముల యందు జీవము నశించుట**
**ఆలస్యంగా వివాహాలు, పెళ్ళి ప్రయత్నాలు విఫలమగుట**
**వైవాహిక జీవితంలో అసంతృప్తి**
**నపుంసకత్వము**
**మెదడు ఎదుగక పోవుట**
**అంతుబట్టని రోగాలు**
**మంత్ర ప్రయోగమునకు గురి అగుట**
**శృంగారసంబంధిత రోగములు, క్యాన్సర్, మూత్రకోశ రోగము**
**జలరోగము, జలోదరము, సిఫిలిస్**
**భ్రాంతి రోగము, అన్నద్వేషము**
**వివాహకార్యహాని**

కోట్లాది రూపాయలు ఆస్థి వుండి, అనుభవింప వీలుకాక అప్పుచేసి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉండడం, ఒకే ఇంట్లో ఇద్దరికి వివాహం కాకపోవడం, వంటివి ప్రబలసర్పదోష లక్షణాలు.

ఈ దోష ప్రభావం ఆధిక్యత చేత ఇతర గ్రహముల వింశోత్తరీ మహాదశలలో ఆ గ్రహాలు రాజయోగ మిచ్చిననూ, సిరిసంపదలు వచ్చిననూ, జాతకుడు, సుఖ జీవనం సాగింపలేడు.

ప్రేమాభిమానాలు పెంచుకున్నవారు దూరమవటం. జ్యేష్ఠ కుమారుడు ఇంటి నుండి వెళ్ళి పోవుట, తన కళ్ళముందే తన ఆత్మీయులు కత్తులు దూసుకోవటం, వంశవృద్ధి లేక పోవడము, కడుపున పుట్టిన బిడ్డలే ప్రబలశత్రువులై పతనానికి, చావుకు వేచి ఉండటం, క్రమరోగము ఇంకా వ్రాయనలవి కాని మానసిక సంక్షోభమయిన దుష్ఫలితాలు కలుగుతాయి. (రాహువు స్థితిని జాతకమందు గ్రహించి అవయోగం , దుష్ఫలితం ప్రభావాన్ని అంచనావేసి ఏ యోగాన్ని దెబ్బతీస్తుందో ముందుగా నిర్ణయించాలి. రాహువు ననుసరించి కేతువు ఈ దుర్యోగానికి తోడ్పడం జరుగుతుంది).

ఈ సర్పదోషం ఎందుకు ఏర్పడుతుందో మనశాస్త్రములో అనేక విధములుగా చెప్పడం జరిగినది. ప్రధానంగా ఇది చేసుకొన్న కర్మనుబట్టి, ఇతర దుర్యోగములలో ఇది కూడా "ఒకటి"గా నున్నది. ఇది వంశానుగతమైనది. తాతలు, ముత్తాతల వల్ల జరిగిన అపచారం వల్ల జాతకుడు సర్పదోషానికి గురి అవుతాడు. లేక స్వయంకృతమే కావచ్చు. పూర్వ జన్మకృత అపచారము వలన ఈ దోషము ప్రాప్తిస్తుంది. అన్ని సర్పములకు పగబట్టే గుణం లేదు. వాటికి అపకారం తెలిసి చేసినా తెలియక చేసినా ఫలితం ఒక్కటే. సాధారణ సర్పాలకు కోపం వచ్చినా కొద్దికాలం తర్వాత మర్చిపోతాయి. దేవతాసర్పాలకు, నాగుపాములకు అపచారం జరిగితే వాటి ఆగ్రహమునకు గురికాక తప్పదు. రోషాన్ని సహించలేని దేవతా సర్పాలు, నాగజాతి సర్పాలు తమకు అపకారం చేసినవాళ్ళను ఏమీ చేయలేక పోయినట్లయితే, అలాంటి పరిస్థితిలో పగతీర్చుకొను అవకాశం దొరకనట్లయితే వాటికవే ఆత్మార్పణ కావించుకుంటాయి. **సర్పం గ్రహం**గా మారుతుంది. మహాభారతంలో సర్పం నాగాస్త్రంగా మారి అర్జునునిపై పగతీర్చుకొనుటకు కర్ణుని దరిచేరింది. ఈ సర్పగ్రహాలకు రాహువు అధిదేవత 'యః సర్పోప్యధి దేవతా అని ప్రామాణిక' గ్రహంగా మారిన సర్పము జాతకుడిని బాధపెడుతుంది. అపచారం చేసినవాడు బ్రతికి వున్నట్లయితే వారి వంశీకులను బాధించుట, వారి ద్వారా జాతకుని ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధించుట అపకారి మృతుడైనచో సర్పదోష సమయంలో జన్మించేలా చేయడం, లేక జీవిని సర్పదోష గర్భములందు ప్రవేశపెట్టడం, పురుషుని వీర్యకణాలలో కదలిక సర్పకదలికవలె వుండును. వీర్యంలో జీవకణాలను నిర్జీవపరచటం జరుగుతుంది. మరణాంతరము జీవునిపై నియంత్రణ గల గ్రహము కేతువు. ఈ గ్రహము ( కేతువు) సర్పగ్రహం అగుటవల్ల పగబట్టిన సర్పం జీవుడిని ఎలా భూపతనం చేయాలో నిర్ణయించుకొంటుంది. ఏతత్ సమయానికే సర్పముచే పగబట్టిన జాతకుడు పునర్జన్మ పొందుతాడు. సర్పదోష సంబంధిత ఫలితాలు అనుభవిస్తాడు. మంచైనా, చెడైనా కారణజన్మునికైనా పుట్టిన లగ్నము, నక్షత్రము ప్రధానము. మేనమామ కంసుని చంపడానికి అష్టమ గర్భంలో రోహిణీ నక్షత్రయుక్త, వృషభ లగ్నమందు శ్రీ కృష్ణభగవానుడు జన్మించాడు. తాను భగవంతుడైననూ గ్రహప్రభావాన్ని, ముహూర్తాలను శ్రీకృష్ణుడు ప్రామాణికంగా తీసుకోవటం అనేక ఘట్టాలలో జరిగింది. రావణాసురుని సంహరించడానికి శ్రీరాముడు జన్మించిన విషయం లోకవిదితమే. రావణాసురుడు తులాలగ్న సంభవుడు. తులాలగ్నానికి ప్రబల మారక కేంద్రము కర్కాటకము. ఈ కర్కాటక లగ్నమునందే శ్రీరాముడు జన్మించాడు. ఇలా విచారిస్తే అనేక పౌరాణిక సంఘటనలు గ్రహ ప్రభావానికి, లగ్నానికి వున్న ప్రాముఖ్యతను వివరిస్తాయి. ఆ విధముగా తాను అనుకొన్న లగ్నములో పగవానిని పుట్టించి సర్పగ్రహం ప్రతీకారం తీర్చుకుంటుంది. ఇది ఒక జన్మకే పరిమితమా లేక కొన్ని జన్మములకా,

జన్మజన్మాంతరములకా లేక కొన్ని దుష్ఫలితములు, కొన్ని అవయోగములకా, ఇవన్నీ కొంతకాలానికే పరిమితమా అనే విషయం నిర్ధారణ కావాలి. ఇది జాతకుని వలన సంభవించిన అపచార (సర్పాపచార) తీవ్రతను బట్టి వుంటుంది. అతడు ఎట్టి స్థాయిలో ఏమి అపచారము చేశాడో ఈ జన్మలోది అయితే చెప్పగలడు. కాని గత జన్మలోనిది చెప్పలేడు గదా! అతడు లేక ఆమె జాతక చక్రం చూసి, రక్త సంబంధీకుల జాతకం పరిశీలించి ఫలితాన్ని, దుర్యోగ తీవ్రతను, అరిష్ట కాలాన్ని నిర్ణయింపవచ్చును. సైంటిస్ట్‌లు సర్పాలు పగపట్టే విషయాన్ని తేలిగ్గా కొట్టి పారేస్తున్నారు. సైంటిస్ట్‌లు ఈనాడు కొత్తగా కనిపెట్టామన్న అనేక విషయాలు మన పూర్వ గ్రంథాలలో ఏనాడో చెప్పారు. చేసి చూపించారు. ఈనాడు సైంటిస్ట్‌లు పాములు పగపట్టవని కాసేపు, పగ బడతాయని కాసేపు, కొన్ని పాములకే ఈ లక్షణం వుందని, అసలు దేనికీ ఈ లక్షణం లేదని, రకరకాల పొంతన లేని ప్రకటనలతో ఇంకా పరిశోధనలలోనే ఉన్నారు. పాములు కళ్ళతోనే వింటాయని కనిపెట్టామని అమెరికాలో ఎవడో చెబితే మనదేశంలో సైంటిస్ట్‌లు దానికి తందానతాన అనడం, పాములు పగబట్టవు, వాటి కోరలలో విషం వలన చావరు, భయంవలన ఛస్తున్నారని చెపుతున్నారు. కొన్ని సందర్భాలలో ఇది నిజమే అయినప్పటికీ చావడానికి కారణం **సర్పము** అని మర్చిపోయి మాట్లాడకూడదు. **పాములని** నిర్భయంగా మెళ్ళో వేసుకొని తిరుగుతున్నట్లు పేపర్లో ఫోటోలు వేయించుకోవడం, పాములు పెంపుడు జంతువులని ప్రకటించడం, వారం తిరక్కుండానే అదే పేపరులో పాము కరచి చచ్చాడని వ్రాయడం, ఇలాంటివి కోకొల్లలు. ఆ సైంటిస్ట్‌ల అభిప్రాయంతో ఏకీభవించవలసిన అవసరం హిందూ ధర్మశాస్త్ర, పురాణ, జ్యోతిష వేదాలను నమ్మిన వారికి లేదు. ఈ రోజు మనం చెప్పిన విషయాలే ఎప్పటికో వాళ్లే మనశాస్త్రాల్లో చెప్పిన విషయాన్నే వాళ్లు అప్పుడే కనుక్కున్నట్లుగా ఈ సర్పాలను గురించి కూడా వ్రాస్తారు. ఎందరో మహామంత్రాలతో సర్పోపాసన చేసిన వారిని మనం చూశాము. విదేశ సైంటిస్ట్‌ల అభిప్రాయాలు మనకు అప్రస్తుతము, అనవసరము, కనిపెట్టలేని రోగాలకు, హెరిడిటీ అని, ఎలర్జీ అని చేతులు దులుపుకుంటున్నారు. (తెలుసుకోవల్సిన విషయాలు చాలా ఉన్నాయి).

ఈ సర్పదోష ప్రస్తావనా పర్వములో, దోషపరిహారం, ఉపసంహారము, దోష నివృత్తికి చేయవలసిన విధులు, విధానాలు, శాంతులు చెప్పదలచాను. అసలు సర్ప జాతులు(5) అయిదు కులములు, అందు మహాసర్పాలు వివిధ పేర్లు వాటివంశ వివరాలు కలిగి ఉన్నాయి.

1. **" వాసుకి " వంశ సర్పము:** కోటిశ, మానస, పూర్వశల పాలహల్మక, పిచ్చిక కౌణప, చక్రకాలవేగ, ప్రకాలన హిరణ్యా బాహు, శరణ, కక్షక, కాలదంత.

2. **" తక్షక" కుల సంభవ సర్పములు:** పుచ్చాండక, మండలక, పిండనేక, రణేభక, ఉచ్చిఖ, శరభ, భంగ, బిల్వతేజ, విరహేర, శివి, శంకర, మూక, సుకుమార, ప్రసేనవ, ముద్గర, శిశురోమ, సురోమ మహాహనః

3. **ఐరావత కుల సర్పములు:** పారావత, పారిజాతి, పాండవ, హరిణ, కృష, విహంగ, శరభ, మోద, ప్రమోద, సంహోతి.

4. **కౌరవ కుల సర్పములు:** నేరక, కుండలవేణి, వేణిస్కంధి, కుమారక, బాహుక, శృంగభేరి, ధూరక, ప్రాతరాతక.

5. **ధృతరాష్ట్ర కుల సర్పములు:** శంకు, కర్ణ, పిఠరక, కుఠార, సుఖసౌచక, పూర్ణాం గధ, పూర్ణముఖ, ప్రహాస శకుని, దర్య, మాహోర కామఠక, సుషేణ, మానస, అవ్యయ, భైరవముండ

వేదాంగ, పిశంగ, చోద్రపారక వృషభ, వేదవత్ పిందారక, మహాహను, రక్తాంగ, సర్వసారంగ సమృద్ధ ఏవాసక, వరాహక, వరణక, సుచిత్రి,చిత్రవేణిక, పరాశర, తరుణక, మణిస్కంధ. అరుణక జగత్కారు మునీంద్రునకు జగత్కారుకు జన్మించిన మహనీయుడు, ఆస్తీకుడు, ఆస్తీకుడు తల్లి జగత్కారు ఆనతిన సర్పజాతిని రక్షించెను. నాగకుల ముఖ్యుడైన వాసుకి చెల్లెలు జగత్కారు మేనమామ కోరిక మేరకు, తల్లి ఆనతిన సర్పజాతిని రక్షించిన ఆస్తీకుడు సకలసర్పములకు సర్పదేవతలకు ఆరాధ్యుడు, అభిమాన పాత్రుడు. ఆపదసమయంలో తక్షకుని, సర్పజాతిని రక్షించి మేలు చేసినాడు. ఆస్తీకుని తపస్సు, తేజస్సు మహత్తరమైనది. అసాధారణమైన ఈ మహర్షి శక్తి సామర్ధ్యములు మంత్ర, తపోబలం వర్ణింప సామాన్యులకు అసాధ్యము. తనతండ్రి "పరీక్షిత్" తక్షకుడనే మహాసర్పం వల్ల మృతి చెందాడని తెలుసుకొని సర్పజాతిని నాశనం చేయాలన్న తీవ్ర సంకల్పంతో జనమేజయుడు మహిమాన్వితులైన మహర్షులు, ఋత్విజులను రావించి **సర్పయాగం** కొరకు సన్నాహాలు చేశాడు. సర్పయాగం, మహా ఋత్విజులు మహిమాన్వితులయిన మంత్రవేత్తల పర్యవేక్షణలో సాగిపోతోంది. అప్రతిహతమైన, అమోఘమైన, మంత్ర ఆవాహనకు ఎక్కడెక్కడవో సర్పములన్నీ యజ్ఞగుండంలో పడి ఆహుతి అయిపోతున్నవి. అంతరిస్తున్న సర్పజాతిని రక్షింపబూని ఆస్తీక మహాముని జనమేజయుని సర్పశాలకు వేంచేసి తన మాటలతో అతనిని సంతోషపరుస్తాడు. ఆస్తీక మహాముని తపోనిష్టలో అసామాన్యుడు, బ్రహ్మతో సమానమైన బ్రాహ్మణోత్తముడు. ఆయన మనసు తెలుసుకుని ప్రవర్తింపమని జనమేజయునకు ఋత్విజులు, పండితులు చెబుతారు. అంతట జనమేజయుడు ఆస్తీక మహామునిని సంతృప్తిపరచవలెనన్న తన కోరికను ఆస్తీకునకు విన్నవిస్తాడు. సర్పకుల రక్షణకు వచ్చిన ఆస్తీకుడు సర్పయాగాన్ని ఆపి నాగులకు రక్షణ కల్పింపవలసినదిగా జనమేజయుని కోరతాడు. అంతలోనే "సహేంద్ర తక్షకాయ స్వాహా" అను స్వాహాకారము వలన గలిగిన మనోవికారముతో తక్షకుడు ఇంద్రునిచేత విడువడినాడు.

విశిష్టమైన, అప్రతిహతమైన అమోఘమైన మంత్రోచ్చాటన వలన కలిగిన విభ్రాంతితో, సమ్మోహంతో తక్షకుడు ఇంద్రసింహాసనాన్ని వదలి ఆకాశము నుండి పెద్దదైన తన అదుపులో లేని శరీరంతో, మోహితుడై కారుమేఘాలు కూలుతున్న విధంగా విషాగ్ని జ్వాలలు విరజిమ్ముతూ అగ్నిగుండములోనికి పడబోతున్నాడు తక్షకుడు. ఏతత్ ఆపద క్షణంలో తక్షకుని చూసి ఆస్తీకుడు ఓహో తక్షకా నిలువుము. నీకు భయం లేదు అని వికర్షణ మంత్రాలతో, ఉద్వాసనతో తక్షకుని వెనుకకు మరలించిన విధానాన్ని ఆయన మంత్ర ప్రభావాన్ని అందరూ శ్లాఘించారు. ఆ విధంగా ఆస్తీకుడు తక్షకుని రక్షించి నాగులకు మేలు చేశాడు. ఈ కారణం వల్లనే ఆస్తీకుడు సర్పరక్షకుడు అయినాడు. ఈ ఆస్తీక మహామునిని స్మరించిన వారికి సర్పభయం వుండదు. నిత్యం ఈ మహర్షి నామం జపించిన వారికి సర్పదోషం పరిహారం కాగలదు.

**సర్పదోష పరిహారానికి శాంతి ప్రక్రియలు**

1. నాగప్రతిష్ఠ విధి విధానంగా చేయాలి.

2. లింగతో భద్రమండలి సహితంగా మహాపాశుపతహోమం చేయాలి. శైవాగమన సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి.

**గమనిక-** మరిన్ని వివరాలకు రాహు-కేతువులు సమస్త ప్రభావాలు పుస్తకం చదవండి.

# కుజదోషం లేదు

**కు**జుడు మేష, వృశ్చికరాశుల్లో ఉన్నప్పుడు కుజదోషం లేదు. జాతకంలో కుజుడు ఎక్కడ ఉన్నా శుభగ్రహ దృష్టి కలిగి ఉన్నా లేక శుభగ్రహంతో కలిసి ఉన్న కుజదోషం లేదు. కుజుడు ఉచ్ఛ స్థితిలో ఉన్నా, నీచ స్థితిలో ఉన్నా కుజదోషం లేదు. నీచ భంగ రాజయోగంలో ఉన్నా కుజదోషం లేదు. ఆరు, పదకొండు స్థానాల్లో (షష్టమ, ఏకాదశాల్లో) ఉన్నా కుజ దోషం లేదు. అంతేకాక, అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాల్లో జన్మించిన వారికి కుజదోషం లేదు. ఇదంతా కూడా పూర్వం బాల్య వివాహాలు జరిగే కాలంలో ప్రధానంగా కుజదోషాన్ని చూసేవారు. వధువు చిన్నది గానూ, వరుడు వయస్సుపై బడిన వాడైన సందర్భంలో వివాహ విషయాల్లో ఈ సాంప్రదాయం ప్రధానమైన అంశంగా ఉండేది. వధూవరుల జాతకాల్లో కుజదోషం ఉన్న యెడల సరిపోవునని వారిలో ఒక్కరికే కుజదోషం ఉన్న యెడల ఆ సంబంధం పనికి రాదని నిర్ణయించేవారు. బాలారిష్ట దోషాలకు సంబంధించి మాత్రమే ఈ కుజదోషాన్ని ప్రధాన ప్రస్థావనాంశంగా పరిగణించాలి. ఈ కుజదోషం అంతవరకే పరిమితం. 13 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వధూవరులకు వివాహం చేయు సమయంలో ఈ కుజదోషాన్ని వైవాహిక సంబంధమైన విషయాల్లో పరిశీలించాలి. 13 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత చేసే వివాహాలకు, ఈ కుజదోషానికి సంబంధలేదు. ఆడపిల్లకు 7 లేదా 8 సంవత్సరాల వయస్సులో పెళ్లి చేసే ముందు ఈ దోషాన్ని చూస్తారు. వరుడు కూడా దాదాపు అంతే వయస్సు కలిగి ఉండి భార్యాభర్తల జాతకంలో కుజ మహర్దశ వస్తే అప్పుడు ఈ కుజదోష ప్రభావం ఉంటుంది. ఈ కుజదోషాన్ని సాగదీసి,శల్య పరీక్ష చేసి చిన్న వధువును, వృద్ధ వరుడికి ఇచ్చి పెళ్ళి చేసిన సందర్భంలో ఆ పెళ్లిళ్లు, కాపురాలు ఎంతవరకు సక్రమంగా సాగాయి. అమ్మాయి కాపురానికి రాకుండానే వరుడు కాటికి వెళ్ళిన సందర్భాలు అనేకం. ప్రకృతి విరుద్ధమైన పనులు చేసి, ఆ లోపాన్ని కుజదోషంగా వర్ణించి చేతులు దులుపుకోవటం సమంజసం కాదు. వృద్ధ వరుడి జాతకంలో కుజదోషం సంగతి ప్రక్కన ఉంచి అసలు ఆయుర్దాయం ఉన్నదా? లేదా? అని పరిశీలించాలి కదా? జాతకంలో ఆయుర్దాయం ఉన్నదా? లేదా? అనేదే కదా? ప్రాథమిక ప్రశ్న. జాతకం నందు ఆయుర్దాయం ఉన్నదా? ఇతర యోగా యోగముల విచారణ చేయునప్పుడు అసలు ఆయుర్దాయం లేని వరుడి జాతకంలో ఈ విషయాన్ని పరిశీలించక కుజదోషాన్ని మాత్రం పరిశీలించి పెళ్ళికి సిద్ధం చేయటం పొరపాటు. శాస్త్రాన్ని ఎవరు తప్పు పట్టాల్సిన అవసరం లేదు. దేశకాలమాన పరిస్థితులను, రాజశాసనాలను చట్ట నిబద్ధతను అనుసరించి పద్ధతులు సవరించుకోవాలి. రాజాజ్ఞకు, ప్రభుత్వ ఆదేశాలకు బద్ధులై ఉండాలని, శాసనాల్లో చెప్పటం జరిగింది. జాతకమందు తురంగయోగం ఉన్నదని గుఱ్ఱం ఎక్కి రోడ్డుపైన స్వారీ చేస్తే ఏమవుతుంది? జనం నవ్వుతారు. ఆ విధమైన తురంగ

యోగం ఉన్న జాతకానికి స్కూటర్స్, మోటారు సైకిళ్లు వస్తాయని చెప్పాలి. గుఱ్ఱాలేసుకొని రోడ్డు మీద తిరగమని చెప్పకూడదు. వివాహాల్లో ప్రధానంగా పరిశీలిస్తున్న ఈ కుజదోషం సంగతి శాస్త్రబద్ధంగా విశ్లేషించే ముందు ఒక విషయాన్ని పరిశీలించాలి. ఈ రోజుల్లో పదమూడేళ్ల అమ్మాయికి, 16 సంవత్సరాల అబ్బాయితో పెళ్ళి జరిపించడానికి కుజదోషం సరిపోయినా చట్టం ఒప్పుకోదు. న్యాయస్థానాలు ఇందుకు అంగీకరించవు. బాల్య వివాహాలు చేసిన వారిని అందుకు ప్రోత్సహించిన వారిని కుజుడు సరిపోయాడన్న సిద్ధాంతితో సహా అందరినీ చట్టం జైల్లో పెడుతుంది. చట్టాన్ని గౌరవించటం, పాటించడం తప్పని సరి. చట్ట నిబద్ధతను అనుసరించి బాల్య వివాహాలు చేయరాదు. కనుక ఆ విషయాలకు సంబంధించి నంతవరకు కుజదోషం ప్రస్తావన అనవసరం. కుజదోషం కలియుగంలో పదమూడేళ్ల వరకే పరిమితం, శిశువులకు హాని చేసే సప్తమాతృకలకు, అధిదేవతైన కుజుడు నిర్దేశిత 13 సంవత్సరాల వరకే తన దోష సంబంధమైన ఫలితాలకు కారకుడు. ప్రతిదోషాన్ని కుజుడికి ఆపాదించి పెళ్లికాని ఆడపిల్లల జీవితాలతో ఇష్టం వచ్చినట్లుగా చెలగాటం ఆడే ఆచారం ప్రస్తుతం ఆచరణలో ఉంది. ఎన్నోసార్లు కుదిరిన మంచి సంబంధాలు కుజ దోషాన్ని ఆపాదించి చెడగొట్టిన సందర్భాలు అనేకం. ఈ కుజదోషం పాపమా! అని ఆడపిల్లల తల్లిదండ్రులు, కొన్ని సందర్భాల్లో మగపిల్లల తల్లిదండ్రులు విలపించి, బాధపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది కుజదోషం వల్ల వచ్చిన కష్టమా? జ్యోతిష్య సిద్ధాంతం వల్ల వచ్చిన కష్టమా? అని పరిపరి విధాలుగా లబోదిబోమని మొత్తుకుంటున్న పెళ్లికాని ఆడపిల్లలు కన్నీరు మున్నీరుగా బాధపడుతున్నారు. పెళ్లిళ్లు చేయడానికి అబద్ధాలు ఆడాల్సిన అవసరం లేదు. విధి బలీయమైనది, నిజం నిష్ఠూరమైనది, ధర్మం కఠినమైనది, ఎవరి తృప్తి కొరకో అబద్ధం చెప్పవలసిన అవసరం శాస్త్రకారుడిగా నాకు లేదు. వాస్తవాన్ని చెబితే ఫర్వాలేదు. వచ్చిన చిక్కల్లా వాస్తవాన్ని వేరు పరచి ప్రతిదానికి కుజదోషాన్ని ఆపాదించి గజగజలాడించడం సరికాదు. ఇది శాస్త్ర సమ్మతము కాదు. జాతకాలు చెప్పేటప్పుడు శాస్త్ర సంబంధమైన నిబద్ధత, నైతిక సూత్రాలను అనుసరించాలి. శాస్త్రకారుడు ధర్మబద్ధంగా ఫలితం తేల్చి చెప్పాలి. 80 యేళ్ల వృద్ధురాలు, 82 యేళ్ల వయస్సు ఉన్న తనభర్త చనిపోవడానికి కారణం కుజదోషం అని భావించి ఏడుస్తుంటే అది కుజదోషం అని నిర్ధారించాలా? భర్త జాతకంలో ఆయుఃప్రమాణం అయిపోయి కాల ధర్మం చెందాడని చెప్పాలా? మీరే ఆలోచించండి. మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. 45 యేళ్లు వచ్చే దాకా పెళ్లి చేసుకోని ఓ పెద్ద మనిషి సంబంధాలు చూస్తున్నాడు. ఆడపిల్లల జాతకాల్లో కుజదోషం ఉందేమోనని పరిశీలనల కొరకు జ్యోతిష్యుల వెంట పడ్డాడు. ఆ వయస్సులో జరిగే వివాహాలకు కుజుడికి సంబంధం లేదు. అప్పటి దాకా పెళ్లికాక పోవడానికి ఇతర గ్రహ సంబంధమైన దోషాన్ని పరిశీలించక తన పరిజ్ఞానాన్ని, పరిశీలనల్ని, శాస్త్ర విజ్ఞానానికి ఏ మాత్రం సంబంధం లేని కుజుడికి అంటగట్టి సంబంధాలు చెడగొడుతున్నారు. అమాయకులైన ఆడపిల్లల జీవితాలకు ఈ కుజదోషం మాయని మచ్చగా తయారైంది. కొన్ని వేల జాతకాలు వాస్తవ జీవితంలో పరిశీలించి నేను తెలియజేస్తున్న విషయం ఇది. పిల్లలు పుట్టకపోవడానికి, భార్య లేచిపోవడానికి,

భర్త మద్యపానం తాగడానికి ఈ కుజదోషమే కారణం అంటున్నారు కొందరు. మరి కొంతమంది కాస్త ఎక్కువగా కుజదోషం పూసుకొని రెండో పెళ్లికి, మూడో పెళ్లికి కూడా కుజదోషాన్ని పరిశీలిస్తూ జోతిష్య శాస్త్రాన్ని చీల్చి చెండాడుతున్నారు. పునర్వివాహాలకు కూడా కుజదోషం చూస్తూనే ఉన్నారు. అంతకు ముందు జరిగిన సంఘటనలకు, కుజునికి ఏమైనా సంబంధం ఉందా? లేదా? అన్న విషయాన్ని విస్మరిస్తున్నారు. జాతకంలో వివిధ రకాల దోషాల వల్ల ఇతర గ్రహ సంబంధమైన దోషాల వల్ల వివాహం ఆలస్యం కావచ్చు. లేదా భార్య,భర్తలు విడిపోవచ్చు. అసలు వివాహం కాకపోవచ్చు. ఈ విషయాన్ని జాతకం పరిశీలించి తగిన శాంతి ప్రక్రియలు చేసుకుంటే సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చు. జాతకంలో ఉన్న దోషాలకు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు వేద సమ్మతమైన మంత్రశాస్త్ర గ్రంధాలలో స్పష్టంగా పేర్కొనటం జరిగింది. కుజదోషం గురించి అనేక అపోహలు ఉన్నవి, లేనివి కల్పించుకొని, అన్వయించుకొని బాధపడకండి. కుజుడు బాలగ్రహం. బాలారిష్టదోషాల వరకే ఈ కుజదోషాన్ని పరిశీలించాలి. కలియుగంలో ఈ గ్రహ ప్రభావం స్త్రీలకు 13 సంవత్సరాల వరకు పురుషులకు 14 సంవత్సరాల వరకు మాత్రమే పరిమితం. మీకేమైనా సందేహాలు ఉంటే వాటి గురించి వివరించడానికి సంప్రదించడానికి నేను అందుబాటులో ఉంటాను.

ఇట్లు

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి**

**సెల్. 9849453449,040-24758435**


## కప్పు సాంబ్రాణి

గృహంలో గానీ, వ్యాపార ప్రదేశంలో గానీ గుగ్గిలం పొగ వేయడం ఒక మంచి సాంప్రదాయం. ప్రస్తుతం అంతా గ్యాస్ సిలెండర్ యుగం, ధూపంతో పొగ వేయాలంటే బొగ్గులు కావాలి. వాటిని నిప్పులతో రాజేసి దాని మీద గుగ్గిలం వేయాలి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆచరణలో ఇది కష్ట సాధ్యంగా మారింది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మీ సౌకర్యార్థం స్వాతి హెర్బల్స్ వారు **“ కప్పు సాంబ్రాణి”**ని తయారు చేశారు. ఆవు పేడతో, అత్యుత్తమమైన పూజా ద్రవ్యాలతో ఎంతో పవిత్రంగా ఈ గుగ్గిలం తయారుచేయబడినది. కప్పులోనే ఈ గుగ్గిలం ఉంటుంది. దీన్ని అగ్గిపుల్లతో వెలిగిస్తే చాలు సుగంధ పరిమళాలు వెదజల్లుతుంది. ఇది ఎంతో సౌకర్యవంతమైనది, ఉపయుక్తమైనది, పవిత్రమైనది. కప్పు సాంబ్రాణీతో గానీ, అష్టమూలికా గుగ్గిలంతోగానీ ధూపం వేయడం చాలా మంచిది.

**ONLINE STORE: SWATHI HERBALS.COM**

## నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

| పేరు-మొదటి అక్షరం | నక్షత్రం-రాశులు | గణ | జంతువు | నాడి |
|---|---|---|---|---|
| చూ చే చో లా | అశ్విని 4పా మేషం | దేవ | గుర్రం | ఆది |
| లీ లూ లే లో | భరణి 4పా మేషం | మను | ఏనుగు | మధ్య |
| అ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం<br>2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మను | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం<br>3-4 పా మిధునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం ఙ ఛ | ఆరుద్ర 4పా మిధునం | మను | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిధునం<br>4వ పా కర్కాటకం | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మూ టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మనుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం<br>2-3-4పా కన్య | మను | గోవు | ఆది |
| పూ ష ణ త | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్ర 1-2పా కన్య<br>3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా | స్వాతి 4పా తుల | దేవ | దున్న | అంత్య |
| తీ తూ తే తో | విశాఖ 3పా తుల<br>4పా వృశ్చికం | రాక్షస | పులి | అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చికం | దేవ | లేడి | మధ్య |
| నో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యో భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మను | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1వ పా ధనుస్సు<br>2-3-4 పా మకరం | మను | ముంగిస | అంత్య |

| | | | | |
|---|---|---|---|---|
| జూ జె జో జ | అభిజిత్ మకరం | – | – | – |
| ఖ ఖు ఖి ఖో | శ్రవణం 4పా మకరం | దేవ | కోతి | అంత్య |
| గా గీ గూ గే | ధనిష్ఠ 1–2 పా మకర 3–4 పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1–2–3 పా కుంభం 4వ పా మీనం | మను | సింహ | ఆది |
| దూ ఇ ఝ ధా | ఉ॥భాద్ర–4పా మీనం | మను | గోవు | మధ్య |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

## శ్రీ జయనామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

శ్రీ జయనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి ఆదివారం అనగా 04.5.2014 నుండి వైశాఖ బహుళ ద్వాదశి 25.5.2014 ఆదివారం వరకు. వాస్తు కర్తరీ 25.5.2014 ఆదివారం నాడు ఈ కర్తరీ త్యాగము అగును. ఈ కర్తరీ సమయంలో శంకుస్థాపన, గృహనిర్మాణ పనులు, వడ్రంగి పనులు గృహప్రవేశములు నిషిద్ధము.

## మౌఢ్యమి నిర్ణయం (మూఢమి)

**గురుమౌఢ్యమి– (10.07.2014 నుండి ఆగస్టు 08.08.2014 వరకు)** శ్రీజయనామ సంవత్సరములో తేది 10.07.2014 ఆషాఢ శుద్ధ త్రయోదశి గురువారం నుండి శ్రీ జయనామ సంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి 08.08.2014 శుక్రవారం వరకు గురుమౌఢ్యమి. 08.08.2014 శుక్రవారం నాడు గురుమౌఢ్యమి త్యాగమగును.

**శుక్రమౌఢ్యమి– (18.09.2014 నుండి 30.11.2014 వరకు)** శ్రీ జయనామ సంవత్సర భాద్రపద బహుళ దశమి తేది. 18.09.2014 గురువారం నుండి శ్రీ జయనామ సంవత్సర మార్గశిర శుద్ధ త్రయోదశి తేది. 30.11.2014 గురువారం వరకు శుక్రమౌఢ్యమి. 30.11.2014 గురువారం నాడు శుక్రమౌఢ్యమి త్యాగమగును.

## యమునా నదీ పుష్కరాలు
## (19.06.2014 నుండి 30.06.2014 వరకు)

**పుష్కర నిర్ణయము –** శ్రీ జయనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ సప్తమి 19.06.2014 గురువారం రా. 01.54ని॥లకు గురువు, కర్కాటకరాశి ప్రవేశముచే యమునానదీ పుష్కరములు ప్రారంభమగును. 19.06.2014 నుండి 30.06.2014 వరకు యమునానదీ పుష్కరములు జరుగును. (12 రోజులు) ఈ పుణ్యదినములలో యమునానదీ స్నానమాచరించుట

పితృదేవతలకు పిండప్రదానములు, దానధర్మములు చేయుట మంచిది. యమునానదీ తీర ప్రాంతముల వారికి శుభకార్యములు నిషిద్ధము.

**మకరసంక్రమణ పుణ్యకాలం –** శ్రీ జయనామ సంవత్సర పుష్య బహుళ నవమి బుధవారం అనగా 14.01.2015 నాడు రా. 7.59ని॥లకు శ్రీ సూర్యభగవానుడు (రవి) ఉత్తరాషాఢ నక్షత్రం ద్వితీయ పాదం, మకరరాశిలో ప్రవేశించుటచే మకరసంక్రమణం. ఉత్తరాయన పుణ్యకాలము ప్రారంభమగును. 14.01.2015 సోమవారం మకరసంక్రాంతి రోజున మన పితృదేవతలకు శక్తి కొలది శాస్త్రానుసారంగా తృప్తి చేయుట చెప్పదగిన సూచన.

i i i


వివిధ రకములైన జాతక సమస్యలకు సంప్రదించండి –

**శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం**

**2వ ఫ్లోర్, శ్రీ నారాయణనాయక్ కాంప్లెక్స్,**

**సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్.**

**ఫోన్ : 040–24758435, 9849453449**


# శ్రీ జయనామ సంవత్సర గ్రహణములు 2014-2015

## 15.04.2014 మంగళవారం పాక్షిక చంద్రగ్రహణం -

శ్రీ జయనామసంవత్సర చైత్ర పూర్ణిమ అనగా 15.04.2014 మంగళవారం నాడు చిత్త నక్షత్రం, తులారాశిలో, రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడును. (14.04.2014 సోమవారం రాత్రి గం॥01.57ని॥ల నుండి ఆంగ్ల తేదీల ప్రామాణిక ప్రకారం15.04.2014 మంగళవారం తెల్లవారుజామున. 05.33ని॥ల) వరకు గ్రహణం ఉంటుంది. ఈ గ్రహణము ఆస్ట్రేలియా, పసిఫిక్ మరియు అమెరికాలో కనిపించును. భారతదేశములో ఈ గ్రహణము కనిపించదు.

## 29.04.2014 సంపూర్ణ సూర్య గ్రహణం -

శ్రీ జయనామ సంవత్సర చైత్ర అమావాస్య 29.04.2014 మంగళవారం నాడు కేతుగ్రస్త సూర్యగ్రహణం. ఈ గ్రహణం కృత్తిక నక్షత్రం, మేషరాశిలో ఏర్పడును. నార్త్ ఆస్ట్రేలియా, అంటార్కిటికా దేశాలలో రాత్రి. 11.52ని॥ల నుండి 30.04.2014 బుధవారం తెల్లవారుఝాము.గం. 04.14 ని॥ల వరకు కనిపించును. భారతదేశములో ఈ గ్రహణము కనిపించదు.

## 08.10.2014 బుధవారం నాడు ప్రచ్ఛన్న చంద్రగ్రహణం

శ్రీ జయనామ సంవత్సర ఆశ్వీయుజ పౌర్ణమి నాడు అనగా 08.10.2014 బుధవారం నాడు కేతుగ్రస్త ప్రచ్ఛన్న చంద్రగ్రహణం. రేవతి నక్షత్రం, మీనరాశి లో ఈ గ్రహణం సంభవించును. తెల్లవారుజామున .04.14ని॥ల నుండి ఉదయం.9.35 ని॥ల వరకు గ్రహణ ప్రభావం ఉంటుంది. ఆస్ట్రేలియా, అసియా, పసిఫిక్ మరియు అమెరికా ప్రాంతాలలోఈ గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఆసియా, పసిఫిక్‌లకు ప్రతికూల కాలం. భారతదేశంలో ఈ గ్రహణము కనిపించదు.

## 23.10.2014 పాక్షిక సూర్య గ్రహణం

శ్రీ జయనామ సంవత్సర ఆశ్వీయుజ అమావాస్య 23.10.2014 గురువారం నాడు పాక్షిక సూర్యగ్రహణం. ఈ గ్రహణం చిత్త నక్షత్రం, తులారాశిలో సంభవించును. నార్తరన్ పసిఫిక్ మరియు నార్త్ అమెరికా దేశాలలో మధాహ్నం 03.37ని॥ల నుండి రాత్రి.07.37ని॥ల వరకు ఈ గ్రహణం కనిపించును. భారతదేశములో ఈ గ్రహణం కనబడదు.

## 04.04.2015 శనివారం నాడు ప్రచ్ఛన్న చంద్రగ్రహణం

శ్రీ మన్మథనామ సంవత్సర చైత్ర పౌర్ణమినాడు అనగా 04.04.2015 శనివారంనాడు కేతుగ్రస్త ప్రచ్ఛన్న చంద్రగ్రహణం. హస్త నక్షత్రం, కన్యరాశిలో ఈ గ్రహణం సంభవించును. తెల్లవారుజామున 5.17ని॥ల నుండి ఉదయం.08.44 ని॥ల వరకు గ్రహణం ఉంటుంది. వెస్ట్ ఇన్ ఆసియా, పార్ట్స్ ఆఫ్ ఆసియా, పార్ట్స్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఈస్ట్ ఇన్ నార్త్ అమెరికా, ఈస్ట్ ఇన్ సౌత్ అమెరికా ప్రాంతాలలో ఈ గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఈస్ట్ ఇన్ నార్త్ అమెరికా, ఈస్ట్ ఇన్ సౌత్ అమెరికా ప్రాంతాలకు ప్రతికూల కాలం. భారతదేశంలో ఈ గ్రహణము కనిపించదు.

<u>గమనిక –</u>

పై చూపించబడిన ఈ గ్రహణములు భారతదేశములో కనిపించవు. కానీ భూమండలం మొత్తానికి సూర్యుడు, చంద్రుడు ఒక్కడే ! గ్రహణము పట్టినప్పుడు ఆ దోష ప్రభావము భూమండలం మొత్తానికి ఉంటుంది. కనిపించనంత మాత్రాన గ్రహణ దోషం లేదని భావించడం తప్పు. ఉదాహరణకు అయినవాళ్లు, ఆప్తులు, విదేశాలలో మరణిస్తే ఇక్కడ సూతకం పడుతున్నారు. దీని అర్థం అపశృతి ఎక్కడ జరిగినా దాని సంబంధీకులకు దాని ప్రభావం ఉంటుంది. అలాగే రవి, చంద్రులు భారతదేశ మొత్తానికి ఒక్కరే గనుక గ్రహణం కనిపించలేదు. శాంతులు చేయించనక్కరలేదు అనే వితండవాదంలో బలం లేదు.

ఈ గ్రహణ సమయంలో గర్భవతులు మాత్రము తగిన జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగిన సూచన. గ్రహణములు ఏ నక్షత్రములో సంభవించినా, ఏ రాశిలో సంభవించినను 27 నక్షత్రములవారు, 12 రాశులవారు గ్రహణం కనిపించినా, కనిపించకపోయినా శివాలయంలో సర్పసూక్తసహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించుకోవాలి.

శంభో మహాదేవ

# శ్రీ జయనామ సంవత్సర శుభ ముహూర్తాలు

## 2014 - 2015

ఈ సంవత్సరం ముహూర్తాలు నిర్ణయించడానికి గ్రహగతులు అనుకూలంగా లేవు. మొత్తం మీద మూఢమి, గ్రహణాలు, కర్తరి, నెలపొడుపు, గ్రహగతులు బాగా లేకపోవుట మొత్తం వెరసి శుభముహూర్తాలు నిర్ణయించడం కష్టంగా ఉంది. నా పరిజ్ఞానం సహకరించిన మేరకు కొన్ని ముహూర్తాలు వ్రాయుచున్నాను. ఇవి సంపూర్ణ శుభముహూర్తాలుగా భావించవద్దు. స్థానిక పండితులు, మీ ఇంటి పురోహితుని సలహాలతో శుభకార్యాలు చేయండి. నేను వ్రాసిన ముహూర్తాన్నే నమ్ముకోవద్దు.

### చైత్రమాసము

| | |
|---|---|
| **2014- మార్చి - 31 సోమవారం** | చైత్ర శుద్ధ పాడ్యమి,రేవతి నక్షత్రం, మిథునలగ్నం, ఉ. 10. 20ని॥లకు దస్తం, నూతన వ్యాపారాదులకు. |
| **2014- ఏప్రిల్ - 4 శుక్రవారం** | చైత్ర శుద్ధ పంచమి, రోహిణి నక్షత్రము, మిథునలగ్నం ఉ. 10. 05ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం, నూతన వ్యాపారం, డోలారోహణం. |
| **2014- ఏప్రిల్ - 5 శనివారం** | చైత్ర శుద్ధ షష్ఠి, మృగశిర నక్షత్రం, కుంభలగ్నం తె. 4. 09ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2014- ఏప్రిల్ - 9 బుధవారం** | చైత్ర శుద్ధ దశమి, పుష్యమి నక్షత్రం, వృషభలగ్నం, ఉ. 9. 12ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం, క్రయవిక్రయాదులకు. |
| **2014- ఏప్రిల్ - 10 గురువారం** | ఛైత్రశుద్ధ దశమి, మఖ నక్షత్రం వృశ్చికలగ్నం, రా. 9. 16ని॥లకు వివాహము, గృహప్రవేశం, నూతన క్రయవిక్రయాదులకు. |
| **2014- ఏప్రిల్ - 13 ఆదివారం** | చైత్ర శుద్ధ త్రయోదశి, ఉత్తర నక్షత్రము, కర్కాటక లగ్నం, మ. 12. 08 ని॥లకు డోలారోహణం, క్రయ విక్రయాదులు, విద్యారంభం. హస్తనక్షత్రం, మకర లగ్నము, తె. 4. 07ని॥లకు గృహప్రవేశము |
| **2014- ఏప్రిల్ - 16 బుధవారం** | చైత్ర బహుళ పాడ్యమి, స్వాతి నక్షత్రం, వృషభలగ్నం ఉ. 9. 15 ని॥లకు డోలారోహణం, క్రయ విక్రయాదులకు, విద్యారంభం. |
| **2014- ఏప్రిల్ - 18 శుక్రవారం** | చైత్ర బహుళ తదియ, అనూరాధ నక్షత్రం మిథున లగ్నం ఉ. 10. 05 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, వివాహము. |

| | | |
|---|---|---|
| **2014- ఏప్రిల్ - 24** | **గురువారం** | చైత్ర బహుళ దశమి, ధనిష్ఠ నక్షత్రం, వృషభలగ్నము, ఉ. 7.56ని॥లకు అన్నప్రాశన, వివాహము, గృహప్రవేశము. చైత్ర బహుళ ఏకాదశి, శతభిష నక్షత్రం, ధనుర్‌లగ్నం, రా. 11.08 ని॥లకు అన్నప్రాశన, వివాహము, గృహప్రవేశము. |

## <u>వైశాఖమాసము</u>

| | | |
|---|---|---|
| **2014- మే - 2** | **శుక్రవారం** | వైశాఖ శుద్ధ తదియ, రోహిణీ నక్షత్రము, వృషభ లగ్నం, ఉ. 7.51 ని॥లకు అన్నప్రాశన, క్రయ విక్రయాదులకు, విద్యారంభం. |
| **2014- మే - 4** | **ఆదివారం** | వైశాఖ శుద్ధ పంచమి, ఆరుద్ర నక్షత్రం, వృషభ లగ్నం, ఉ. 8.05ని॥లకు డోలారోహణం, ఉపనయనము, విద్యారంభం. |
| **2014- మే - 8** | **గురువారం** | వైశాఖ శుద్ధ నవమి, మఖ నక్షత్రం, వృశ్చికలగ్నము రా. 8.17ని॥లకు వివాహము. |
| **2014- మే - 10** | **శనివారం** | వైశాఖ శుద్ధ ఏకాదశి, ఉత్తర నక్షత్రం, మిథునలగ్నము ఉ. 8.15ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, ఉపనయనము, డోలారోహణం. |
| **2014- మే - 10** | **శనివారం** | వైశాఖ శుద్ధ ఏకాదశి, ఉత్తర నక్షత్రం, ధనుర్లగ్నము, రా. 10.58ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2014- మే - 11** | **ఆదివారం** | వైశాఖ శుద్ధ ద్వాదశి, హస్త నక్షత్రం, కర్కాటకలగ్నము, ఉ. 10.18ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం, వివాహము. |
| **2014- మే - 17** | **శనివారం** | వైశాఖ బహుళ తదియ, మూల నక్షత్రం, మిథున లగ్నం, ఉ. 8.20 ని॥లకు అన్నప్రాశన, డోలా రోహణం, విద్యారంభం, వివాహము. |
| **2014- మే - 17** | **శనివారం** | వైశాఖ బహుళ చతుర్దశి మూల నక్షత్రం, ధనుర్లగ్నం రా. 9.20ని॥లకు వివాహము. |
| **2014- మే - 23** | **శుక్రవారం** | వైశాఖ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, రా. 9.18 ని॥లకు వివాహము, గృహప్రవేశము. |

## <u>జ్యేష్ఠమాసము</u>

| | | |
|---|---|---|
| **2014- మే - 31** | **శనివారం** | జ్యేష్ఠ శుద్ధ తదియ, ఆరుద్ర నక్షత్రం, సింహలగ్నము, ఉ. 11.12 ని॥లకు డోలారోహణం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు. |

| | | |
|---|---|---|
| **2014- జూన్ - 01** | **ఆదివారం** | జ్యేష్ఠ శుద్ధ చవితి, పునర్వసు నక్షత్రం, మిథునలగ్నం, ఉ.8.09ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు |
| **2014- జూన్ - 02** | **సోమవారం** | జ్యేష్ఠ శుద్ధ పంచమి, పుష్యమి నక్షత్రం, మకరలగ్నము, రా.10.18ని॥లకు గృహప్రవేశము. |
| **2014- జూన్ - 08** | **ఆదివారం** | జ్యేష్ఠ శుద్ధ దశమి, హస్త నక్షత్రం, మిథునలగ్నము, ఉ. 8.05 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, డోలారోహణం. |
| **2014- జూన్ - 11** | **బుధవారం** | జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి, అనూరాధ నక్షత్రం, మకర లగ్నము, రా.9.27ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2014- జూన్ - 12** | **గురువారం** | జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి, అనూరాధ నక్షత్రం, మిథున లగ్నము, ఉ.7.24ని॥లకు అన్నప్రాశన, డోలా రోహణం. |
| **2014- జూన్ - 18** | **బుధవారం** | జ్యేష్ఠ బహుళ షష్ఠి, శతభిష నక్షత్రం, మకరలగ్నము, రా. 9.12ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2014- జూన్ - 22** | **ఆదివారం** | జ్యేష్ఠ శుద్ధ బహుళ దశమి, అశ్వని నక్షత్రం, కర్కాటకలగ్నము, ఉ.7.52ని॥లకు ఉపనయనము, డోలారోహణం, అన్నప్రాశన. |

## <u>ఆషాఢమాసములో ముహూర్తాలు లేవు</u>

**శ్రీ జయనామ సంవత్సరము గురుమౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు.** శ్రీజయనామ సంవత్సరములో తేది 10.07.2014 ఆషాఢ శుద్ధ త్రయోదశి గురువారం నుండి శ్రీ జయనామ సంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి 08.08.2014 శుక్రవారం వరకు గురుమౌఢ్యమి. అందువలన ముహూర్తాలు లేవు.

## <u>శ్రావణమాసము</u>

| | | |
|---|---|---|
| **2014- ఆగస్టు - 11** | **సోమవారం** | శ్రావణ బహుళ పాడ్యమి, ధనిష్ఠ నక్షత్రం, సింహలగ్నం, ఉ.6.46ని॥లకు అన్నప్రాశన, వివాహము, గృహప్రవేశము. |
| **2014- ఆగస్టు - 14** | **గురువారం** | శ్రావణ బహుళ చవితి, రేవతి నక్షత్రం, వృషభలగ్నం రా.1.20ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2014- ఆగస్టు - 15** | **శుక్రవారం** | శ్రావణ బహుళ పంచమి, అశ్వని నక్షత్రం, వృషభలగ్నము, రా.12.25ని॥లకు వివాహము, గృహప్రవేశము. |

## భాద్రపద మాసము

**2014- ఆగస్టు - 27 బుధవారం** భాద్రపద శుద్ధ విదియ, ఉత్తర నక్షత్రం, వృశ్చిక లగ్నము, రా. 1. 40ని॥లకు డోలారోహణం, క్రయవిక్రయాదులకు.

**2014- ఆగస్టు - 29 శుక్రవారం** భాద్రపద శుద్ధ చవితి, హస్త నక్షత్రం, వృశ్చికలగ్నము, మ. 1. 12 ని॥లకు అన్నప్రాశన, నూతన వ్యాపారాదులకు, క్రయవిక్రయాదులకు.

**2014- సెప్టెంబరు - 01 సోమవారం** భాద్రపద శుద్ధ సప్తమి, అనూరాధ నక్షత్రం, మకరలగ్నము, సా. 4. 28ని॥లకు డోలారోహణం, సీమంతము.

**2014- సెప్టెంబరు - 07 ఆదివారం** భాద్రపద శుద్ధ త్రయోదశి, ధనిష్ఠ నక్షత్రం, మకరలగ్నము, సా. 4. 01 ని॥లకు డోలారోహణం, క్రయవిక్రయాదులకు, సీమంతము.

**2014- సెప్టెంబరు - 18 గురువారం** భాద్రపద బహుళ దశమి, పునర్వసు నక్షత్రం, మకరలగ్నము, సా. 4. 15ని॥లకు డోలారోహణం, క్రయవిక్రయాదులకు, సీమంతము.

**20.09.2014 శనివారం నుండి 30.10.2014 ఆదివారం వరకు శుక్రమౌఢ్యమి అందువలన అశ్వీయుజ, కార్తీకమాసములలో ముహూర్తాలు లేవు.**

## మార్గశిర మాసము

**2014- డిసెంబరు - 03 బుధవారం** మార్గశిర శుద్ధ ద్వాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 9. 15ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, ఉపనయనము.

**2014- డిసెంబరు - 07 ఆదివారం** మార్గశిర బ.పాడ్యమి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 8.41 ని॥లకు అన్నప్రాశన, వివాహము, గృహప్రవేశం, క్రయవిక్రయాదులకు.

**2014- డిసెంబరు- 08 సోమవారం** మార్గశిర బ.తదియ, పునర్వసు నక్షత్రం, తులా లగ్నము, తె. 4. 20ని॥లకు గృహప్రవేశం.

**2014- డిసెంబరు - 10 బుధవారం** మార్గశిర బహుళ చవితి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం ఉ. 8. 22 ని॥లకు అన్నప్రాశన, గృహారంభం, క్రయవిక్రయాదులకు.

**2014- డిసెంబరు - 12 శుక్రవారం** మార్గశిర బహుళ షష్ఠి, మఖ నక్షత్రం, తులాలగ్నము, తె. 4. 06ని॥లకు వివాహము.

| | |
|---|---|
| **2014– డిసెంబరు– 15 సోమవారం** | మార్గశిర బహుళ నవమి, ఉత్తర నక్షత్రం, కుంభలగ్నం ఉ. 11.42 ని॥లకు ఉపనయనము, క్రయ విక్రయాదులకు, విద్యారంభం. |

**పుష్యమాసము–శూన్యమాసము ముహూర్తాలు ఉండవు.**

**మాఘమాసము**

| | |
|---|---|
| **2015– జనవరి – 22 గురువారం** | మాఘ శుద్ధ విదియ, ధనిష్ఠ నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.07 ని॥లకు అన్నప్రాశన, వివాహము, ఉపనయనము. |
| **2015– జనవరి – 22 గురువారం** | మాఘ శుద్ధ విదియ, శతభిష నక్షత్రం, తులాలగ్నము, రా. 1.28ని॥లకు వివాహము. |
| **2015– జనవరి – 24 శనివారం** | మాఘశుద్ధ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, తులాలగ్నము రా. 1.20ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2015– జనవరి – 25 ఆదివారం** | మాఘ శుద్ధ షష్ఠి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.04ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసం. |
| **2015– జనవరి – 25 ఆదివారం** | మాఘ శుద్ధ షష్ఠి, రేవతి నక్షత్రం, తులాలగ్నము, రా. 1.12ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2015– జనవరి – 29 గురువారం** | మాఘశుద్ధ ఏకాదశి, రోహిణి నక్షత్రం, తులాలగ్నము రా. 1.05ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2015– జనవరి – 30 శుక్రవారం** | మాఘ శుద్ధ ఏకాదశి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నము తె. 5.07ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2015– ఫిబ్రవరి – 01 ఆదివారం** | మాఘ శుద్ధ త్రయోదశి, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నము, తె. 4.54ని॥లకు నూతన గృహారంభం, వివాహము. నూతన క్రయవిక్రయాదులకు. |
| **2015– ఫిబ్రవరి – 02 సోమవారం** | మాఘ శుద్ధ చతుర్దశి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.49ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, డోలారోహణం. |
| **2015– ఫిబ్రవరి – 04 బుధవారం** | మాఘ బహుళ పాడ్యమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.42ని॥లకు వివాహము. |
| **2015– ఫిబ్రవరి – 05 గురువారం** | మాఘ బహుళ విదియ, మఖ నక్షత్రం, తులాలగ్నము, రా. 12.32ని॥లకు వివాహము, గృహప్రవేశము. |
| **2015– ఫిబ్రవరి – 06 శుక్రవారం** | మాఘ బహుళ విదియ, ఉత్తర నక్షత్రం, ధనుర్లగ్నము, తె.4.28ని॥లకు వివాహము, గృహప్రవేశము. |

**2015– ఫిబ్రవరి – 09 సోమవారం** మాఘ బహుళ పంచమి, చిత్త నక్షత్రం, మేష లగ్నము, ఉ. 11.32 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము. అక్షరాభ్యాసము, గృహారంభం.

**2015– ఫిబ్రవరి – 11 బుధవారం** మాఘ బహుళ సప్తమి, స్వాతి నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.18ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, వివాహము, గృహప్రవేశము.

**2015– ఫిబ్రవరి – 14 శనివారం** మాఘ బహుళ దశమి, మూల నక్షత్రం, మకరలగ్నము, తె.5.34ని॥లకు వివాహము, గృహప్రవేశము.

## ఫాల్గుణ మాసము

**2015– ఫిబ్రవరి – 21 శనివారం** ఫాల్గుణ శుద్ధ తదియ, ఉత్తరాభాద్ర నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.06ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు, అక్షరాభ్యాసము.

**2015– ఫిబ్రవరి – 22 ఆదివారం** ఫాల్గుణ శుద్ధ చవితి, రేవతి నక్షత్రం, మేషలగ్నము, ఉ.10.16ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులు

**2015– ఫిబ్రవరి – 23 సోమవారం** ఫాల్గుణ శుద్ధ పంచమి, అశ్విని నక్షత్రం, మేష లగ్నము, ఉ.10.18ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, డోలారోహణం.

**2015– ఫిబ్రవరి – 25 బుధవారం** ఫాల్గుణ శుద్ధ సప్తమి, రోహిణి నక్షత్రం, మకర లగ్నము, తె.4.45ని॥లకు వివాహము, గృహ ప్రవేశము.

**2015– మార్చి – 01 ఆదివారం** ఫాల్గుణ శుద్ధ ఏకాదశి, పుష్యమి నక్షత్రం, మకరలగ్నము, తె.4.28ని॥లకు గృహప్రవేశం.

**2015– మార్చి – 04 బుధవారం** ఫాల్గుణ శుద్ధ చతుర్దశి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నము, రా.2.50ని॥లకు వివాహము.

**2015– మార్చి – 07 శనివారం** ఫాల్గుణ బహుళ విదియ, ఉత్తర నక్షత్రం, మేషలగ్నము, ఉ.8.30ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసము. వివాహము, ఉపనయనము.

**2015– మార్చి – 07 శనివారం** ఫాల్గుణ బహుళ విదియ, హస్త నక్షత్రం, ధనుర్లగ్న, రా2.36ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2015– మార్చి – 08 ఆదివారం** ఫాల్గుణ బహుళ తదియ, హస్త నక్షత్రం, మేషలగ్నము, ఉ.9.30ని॥లకు అన్నప్రాశన, ఉపనయనము, వివాహము.

**2015– మార్చి – 15 ఆదివారం** ఫాల్గుణ బహుళ దశమి, ఉత్తరాషాఢ నక్షత్రం, తులా లగ్నము, రా.9.54ని॥లకు వివాహం, గృహప్రవేశం.

శంభో మహాదేవ

# నవనాయక ఫలితాలు

**1. రాజు-చంద్రుడు :-** చతుష్షష్ఠి కళాకోవిదుడైన చంద్రునికి రాజ్యాధిపత్యం వచ్చింది. రాజకీయాలలో అనిశ్చిత స్థితి, అవినీతి, కప్పదాట్లు అధికమగుతాయి. ప్రజాస్వామ్య విలువలు చెప్పుకోదగిన స్థాయిలో పతనం చెందుతాయి. చట్ట సభలు, ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యం పెరుగుతుంది. కుల,మత,వర్గ, ప్రాంతీయ విభేదాలు అధికమవుతాయి. క్రీడలలో నీచ రాజకీయాలు చోటు చేసుకుంటాయి. మనుషులలో కల్మషం పరాకాష్టకు చేరుతుంది. స్నేహాలు, బంధుత్వాలు, అనుబంధాలు అన్నీ డబ్బులతోనే ముడిపడి ఉంటాయి. స్వచ్ఛమైన ప్రేమానురాగాలు కరువగుతాయి. కల్తీపాలు, నెయ్యి, పెరుగు, నూనెలు,ఆహారపదార్థాలు ప్రజలలో విశృంఖలంగా చెలామణి అవుతాయి. ఔషధ గుణాలు లేని మందులు, తల నూనెలు, సౌందర్య సాధకాలు మార్కెట్‌లో చెలామణి అవుతాయి. ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుంది. కబేళాలకు తరలించబడుతున్న పశు సంతతిని ఆ భగవంతుడే రక్షించాలి. నీతి, నిజాయితీ సమాజంలో దాదాపుగా అంతరించిపోతాయి. ఫైనాన్స్ కంపెనీల మోసాలు అధికమగుతాయి. ఎన్నడూ కనీ వినీ ఎరుగని విద్వేషాలు చూడబోతున్నాము. ఉగ్రవాదుల కార్యకలాపాలతో జనులు భయభ్రాంతులవుతారు. ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం వెచ్చించే ధనం రాజకీయ నాయకుల పరం అవుతుంది. స్త్రీలకు భద్రత కరువగుతుంది. కఠిన చట్టాల వల్ల ప్రయోజనం ఉంటుందని భావించిన వారికి నిరాశే మిగులుతుంది. శ్రీ జయనామ సంవత్సరంలో పరిపాలన బహు నికృష్టం. సరిగ్గా పరిపాలన చేసే మంచి రాజకీయ నాయకులకు దుష్ట శక్తులు అడ్డుపడతాయి.



**2. మంత్రి- చంద్రుడు :-** అధికారుల పెత్తనం, స్వతంత్ర నిర్ణయాలు అధికమగుతాయి. మంత్రులను అధికారులు లెక్క చేయరు. ముఖ్యమైన స్థానాలలోనున్న అధికారులు సమన్యాయం పాటించరు. కులానికి, ధనానికి ఇచ్చిన ప్రాధాన్యత దేనికీ ఇవ్వరు. అవినీతిని పెంచిపోషించడంలో అధికారుల పాత్ర గణనీయంగా ఉంటుంది. న్యాయస్థానాల జోక్యం అధికం అవుతుంది. సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు న్యాయస్థానాలే ఊరట కలిగిస్తాయి. కొందరు అధికారులు న్యాయస్థానాల ఆదేశాలను కూడా లెక్క చేయరు. ప్రతిచోటా శల్యసారధ్యం చేసే వారికి, తప్పుడు సలహాలు ఇచ్చే వారికి పెద్ద పీట వేస్తారు. నయవంచకులు, ద్రోహులు, సంఘవిద్రోహ శక్తులు పెత్తనం చెలాయిస్తారు. సరిహద్దులలో యుద్ధ వాతావరణం నెలకొంటుంది. నిఘా సంస్థల వైఫల్యాల వల్ల పెద్ద మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ముఖ్యమైన పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు బయటపడతాయి. దొంగస్వామీజీల హవా



నడుస్తుంది. రౌడీ స్వామీజీలు కొత్తగా పుట్టుకొస్తారు. వీళ్ళ ఆధ్వర్యంలో సమాంతర ప్రభుత్వం నడుస్తుంది. దొంగ స్వామీజీల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. మత ప్రస్తావన మత సంబంధమైన సున్నిత అంశాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. ప్రధాన చర్చకు తెరతీస్తుంది. ముఖ్యస్థానాలలో ముఖ్య వ్యక్తులు వివరణ ఇచ్చుకోవలసి వస్తుంది. రాజకీయాల్లో నిజాయితీ, పరిపాలనా దక్షత కన్నా ఎక్కువగా కులరాజకీయాలే ప్రధానమైన అంశంగా మారుతుంది. ఉన్నతాధికారులలో ఐక్యత మంత్రులకు పెనుగండాలుగా నిలుస్తుంది. చంద్రుడు మంత్రి కావడం వల్ల మంచు అధికంగా కురుస్తుంది. జలభీభత్సాలు అధికమగుతాయి. నౌకా ప్రమాదాలు అధికమవుతాయి. విహార యాత్రలలో అపశృతులు అధికమవుతాయి. మానసిక ఉన్మాదులు సంచలనం సృష్టిస్తారు.

**3. సేనాధిపతి- రవి :-** క్షత్రియ గ్రహమైన రవికి సేనాధిపత్యం వచ్చింది. రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. యుద్ధానికి బీజాలు పడతాయి. సైనిక సేవలు దేశానికి అధికంగా అవసరమగుతాయి. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సైన్యం సేవలు ఎంతో ప్రశంసనీయంగా ఉంటాయి. స్వీయ రక్షణ దళాలు అధికమవుతాయి. వ్యక్తిగత రక్షణ, ఆస్తుల రక్షణ, పౌరహక్కుల రక్షణ పెనుసవాలుగా మారుతుంది. గూఢచర్యం పాత్ర పెరుగుతుంది. మిలటరీ, పోలీసు ఉద్యోగాలలో నియామకాలు అధికమవుతాయి. నిషేధిత సంస్థలు కూడా తమ బలాన్ని పెంచుకుంటాయి. ప్రజలలో



అభద్రతా భావం పెరుగుతుంది. ముఖ్యపట్టణాలలో హింసాత్మక, విషాద సంఘటనలు చోటు చేసుకుంటాయి. కీలకమైన నేరగాళ్ళను, తీవ్రవాదులను పట్టుకోవడం జరుగుతుంది. విదేశీ మోజు అధికమవుతుంది. చట్టంలో ఉన్న లోపాలను అనుసరించి నేరస్తులు తప్పించుకుంటారు. గొప్పవాళ్ళకు ఒక న్యాయం, లేని వాళ్ళకు, నిరుపేదలకు మరొక న్యాయం జరుగుతుంది.

**4. సస్యాధిపతి- బుధుడు :-** ఆహార ధాన్యాలు, అకుకూరలకన్నా వాణిజ్య పంటల సాగు అధికం అవుతుంది. వ్యవసాయం ఓ స్థిరత్వం లేని వ్యాపారంగా మారుతుంది. వనమూలికలు, ఔషధ సంబంధమైన మొక్కలు బాగా వృద్ధి చెందుతాయి. కల్తీ పదార్థాలు, పానీయాలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతాయి. ప్రజల ఆరోగ్యంతో, ప్రాణాలతో వ్యాపారం చేసే వాళ్ళు అధికమవుతారు. ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుంది. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఒకటుందని చాలా మందికి తెలియదు. కష్టం రైతులది, లాభం దళారులది. ఎన్ని రాయితీలు ఇచ్చినా రైతులు దాచుకునేదేమీ



ఉండదు. రైతుల కన్నా రైతు కూలీలే హాయిగా ఉంటారు. భగవంతుని దయవల్ల వాణిజ్య పంటలు రైతులను ఆదుకుంటాయి. ఆహార పదార్థాలలో సహజమైన రుచి, రంగు కనిపించదు. ఎగుమతులు పెరుగుతాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. పశువులకు సైతం కల్తీ ఆహారాలే గతి. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, మీడియా, ప్రచార సాధనాలు ఈ కల్తీ భాగవతాన్ని బైట పెట్టి విమర్శించినా పాలకులకు చలనం ఉండదు. ఆర్థిక సంస్కరణలు వికటిస్తాయి. సైనికుల ముసుగులో తీవ్రవాద కలాపాలు జరుగుతాయి.

**5. ధాన్యాధిపతి– కుజుడు :–** ధాన్యం దిగుబడి బాగుంటుంది. మంచి ధర పలుకుతుంది. ధాన్యం పరమార్థం పేదలకు చేరుతుంది. స్వల్పంగా ధాన్య నష్టం జరుగుతుంది. గిడ్డంగులలో ధాన్యం సంవృద్ధిగా ఉంటుంది. హోటల్ భోజనాల ధర పెరుగుతుంది. ఆహార సంబంధమైన అన్ని తినుబండారాలు అధిగ ధర కలిగి ఉంటాయి. అన్న దాన సత్రాలు అందరికీ బాసటగా నిలుస్తాయి. ఉల్లి, వెల్లుల్లి, గుగ్గిలం, దుంపకూరలు, వేరుశనగ, జీడిపప్పు, సుగంధ ద్రవ్యాలు, ధనియాలు, ఏలకులు, లవంగాలు, వక్క, పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, మధుర పదార్థాలు (స్వీట్స్), గోంగూర, కరివేపాకు, కొత్తిమీర, మిరపకాయలు, మామిడికాయ, నువ్వులు, నూనె అధిక ధర కలిగి ఉంటాయి. నిత్యావసర వస్తువులకు కృత్రిమ కొరత ఏర్పడుతుంది. బ్లాక్ మార్కెట్ అధికమవుతుంది. చిన్నపిల్లలు ఆహార పదార్థాల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కల్తీ పదార్థాలు మానవ జీవితంలో ఓ భాగమవుతాయి.



**6. అర్ఘ్యాధిపతి – రవి :–** వింధ్య, హిమాలయ ప్రాంతములకు ప్రతికూల కాలం పర్వతములు కంపించును. ముఖ్యంగా దక్షిణ భారతదేశం, అమెరికాలకు ప్రతికూల కాలం. తీవ్రమైన తుపానులు సంభవిస్తాయి. అతివేగవంతమైన గాలి వీస్తుంది. పట్టణాలకు, పల్లెలకు, గ్రామాలకు, సముద్ర తీర ప్రాంతములకు విశేషమైనటువంటి నష్టం జరుగుతుంది. సముద్ర మధ్య దీవులకు అగ్నిపరీక్షా కాలం. మనరాష్ట్రంలో జనులలో కల్లోలాలు, పరస్పర కలహాలు అశాంతితో కూడిన వాతావరణం ఏర్పడుతుంది. అన్ని సమస్యలకు పరిష్కారం మానవుడి చేతిలో లేదని తేలిపోతుంది. ప్రకృతి భీభత్సాలకు మానవుడు ఎదురీదలేడని మరోసారి ఋజువు అవుతుంది.



**7. మేఘాధిపతి – రవి :–** అవసరం లేనప్పుడు వర్షాలు, అధిక వర్షాలు ఇబ్బంది పెడతాయి. అవసరం ఉన్న చోట వర్షాలు పడవు. మానవుడి కష్టాలకు ప్రధాన కారణం సముద్రమేనని మరోసారి ఋజువు అవుతుంది. వర్షపాతం భయం గొలుపుతుంది. కొండలలో, లోయల్లో, పర్వత ప్రాంతముల యందు పట్టణాలలో అధిక వర్షం కురుస్తుంది. అనేక కష్టనష్టములకు కారణం అవుతుంది. పిడుగుపాటు వల్ల జననష్టం కలుగుతుంది. వడగండ్ల వాన వల్ల పంట పొలాలకు నష్టం కలుగుతుంది. ఊదురు గాలుల వల్ల కొన్ని ప్రాంతాలకు విశేష నష్టం కలుగుతుంది. గాలిలో వేగం అధికం అవుతుంది. ఆత్మీయుల అభిమానాన్ని, ప్రేమానురాగాల్ని, సహాయ సహకారాల్ని డబ్బుతోనే కొనుగోలు చేయాల్సిన దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రవాద, ఉగ్రవాద సంఘటనలు చోటు చేసుకుంటాయి. యువత పెడద్రోవ పడుతుంది. కుల,మత వర్గ విచక్షణలు యువతను పెడద్రోవ పట్టిస్తాయి.



**8. రసాధిపతి – శుక్రుడు** :- సభ్య సమాజం తలదించుకునే విధంగా యువతీ, యువకుల ప్రవర్తన ఉంటుంది. రకరకాల మత్తులిచ్చే పదార్థాలు అందుబాటులోకి వస్తాయి. పబ్బులు, క్లబ్బులు, డబ్బులు ఇదే ఆంధ్రప్రదేశ్. సాంస్కృతిక కళారంగాలు కలుషితం అవుతాయి. కుళ్లు రాజకీయాలు చోటు చేసుకుంటాయి. బలహీన వర్గాల వారికి అణగారిన వర్గాల వారికి శక్తి సామర్థ్యాలు ఉన్నా అవకాశాలు లభించవు. రసాయన సంబంధమైన ద్రావకాలు అత్యంత ఖరీదైన డ్రగ్స్, సంఘ వ్యతిరేక శక్తులకు అందుబాటులోకి వస్తాయి. కల్తీ పెట్రోలు, డీజిల్, కల్తీ కిరసనాయిల్, ఆరోగ్యాన్ని చెడగొట్టే మందులు నిరాటంకంగా ప్రజల్లో చెలామణి అవుతాయి. రవాణా ఖర్చులు అధికం అవుతాయి. భయం నీడలో జనులు కాలం వెళ్ళదీయవలసిన విచారకరమైన పరిస్థితులు గోచరిస్తున్నాయి. అగ్రవర్ణాల వారికి పలు రంగాల్లో చేదు అనుభవాలు ఏర్పడతాయి. అగ్రవర్ణాల ఆధిపత్యానికి పెను సవాళ్లు ఏర్పడతాయి. రోగం ఒకళ్ళకి, వైద్యం మరొకరికి అన్నట్లుగా అన్ని రంగాల్లో ఇదే పరిస్థితి నెలకొంటుంది. నిరాశ, కోపాలు జనుల్లో ఎక్కువవుతాయి. ప్రజలు విసుగుమీద ఉంటారు.



**9. నీరసాధిపతి – బుధుడు** :- మేధాసంపత్తి, ఆధునిక పరిజ్ఞానం, వక్రమార్గాన పడతాయి. దిగ్భ్రాంతికరమైన ఘటనలు, జనులకు ఆశ్చర్యం, ఆందోళన కలిగిస్తాయి. పూజలు, యజ్ఞయాగాది క్రతువులు అధికం అవుతాయి. పవిత్ర క్షేత్రాల నుండి ఆధ్యాత్మిక చింతనాపరులను వెళ్లగొడతారు. దేవాలయాలనే నమ్ముకుని జీవిస్తున్న వారిని బయటికి నెట్టివేస్తారు. బ్రాహ్మణుల స్థితి కడు దయనీయంగా మారుతుంది. అయితే దైవానుగ్రహం వల్ల బ్రాహ్మణులు తమ జీవన భృతిని నిలబెట్టుకోగలుగుతారు. వైశ్యులు వ్యాపారంలోనే గాక, రాజకీయంగా కూడా బాగా రాణిస్తారు. తల్లిదండ్రుల మాట వినే పిల్లలు అరుదుగా ఉంటారు. ఎదిరించే వాళ్లు అధికం అవుతారు. పిల్లల మాట వింటే పెద్దలకు గౌరవం దక్కుతుంది. వినకపోతే ఛీత్కారానికి, ధిక్కారానికి గురౌతారు. ప్రేమ వివాహాలు నవ్వుల పాలు అవుతాయి. వర్ణాంతర, కులాంతర వివాహాలు అధికం అవుతాయి. దిగజారిన రాజకీయాలే దేశానికి గతి అవుతాయి. ఆధ్యాత్మిక రంగంలో ఉన్నవారు విశేషంగా ధనం సంపాదిస్తారు. అనేక సమస్యలను అవలీలగా పరిష్కారం చేసిన మహామహులే తమ పిల్లల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోతారు. పూజా ద్రవ్యాల ధరలు పెరుగుతాయి. దేశ ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుంది. అనేక కఠినమైన సమస్యలను అవలీలగా అధిగమించిన భారతదేశం యువతరాన్ని శాసించి వారిని సన్మార్గంలో పెట్టలేక సతమతమవుతుంది ."కృంగిన రథ చక్రాల చెంత నిస్సహాయుడైన కర్ణుడి వలె దీనవదధీనయై కూలబడుతుంది." దేశాన్ని బాగు చేద్దామనుకున్న మంచి వ్యక్తులు, శిఖండి వంటి ప్రస్తుత రాజకీయాలను చూసి భీష్ముడి వలె అస్త్ర సన్యాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.



## ఆర్థిక , విదేశీ వ్యవహారాలకు అనుకూల శుభసమయాలు

ఆర్థిక పరమైన లావాదేవీలు-విదేశీయాన సంబంధిత విషయాలు-ప్రస్తుత సమాజంలో ముఖ్యమైనవి. బ్యాంకు ఎకౌంట్స్ ప్రారంభించడానికి, ఋణము తీసుకొనడానికి ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తూ దరఖాస్తులు చేయడానికి, మీకు రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలకు మరియు ధనం పెట్టుబడిగా పెట్టడానికి అనువైన శుభసమయాలు ఇవ్వడం జరిగింది. అదేవిధరా విదేశీయాన ప్రయత్నాలకు, అందుకు సంబంధించిన సంభాషణలకు, అప్లికేషన్స్ పూర్తి చేయడానికి శుభసమయాలు ఇవ్వడు జరిగింది. ఇందులో ఇచ్చిన శుభసమయాలు ఆఫీసు వేళలలో లేదని భావించవద్దు. అందుకు సంబంధించిన సంతకాలు శుభసమయ సమయంలో చేసి ఆఫీసు వేళల్లో సమర్పించవచ్చు.

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 ఏప్రిల్ 04 | శుక్రవారం | ఉ.9.20-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 05 | శనివారం | ఉ.10.32-11.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఏప్రిల్ 06 | ఆదివారం | ఉ.10.10-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఏప్రిల్ 09 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఏప్రిల్ 10 | గురువారం | ఉ.08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 11 | శుక్రవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 13 | ఆదివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 16 | బుధవారం | ఉ.10.10-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 ఏప్రిల్ 17 | గురువారం | ఉ.08.20-09.21వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 18 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 20 | ఆదివారం | ఉ.06.10-7.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 24 | గురువారం | ఉ.10.54-11.31వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఏప్రిల్ 25 | శుక్రవారం | ఉ.09.10-10.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఏప్రిల్ 26 | శనివారం | ఉ.10.05-11.05వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఏప్రిల్ 27 | ఆదివారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 01 | గురువారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 02 | శుక్రవారం | ఉ.9.10-10.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 04 | ఆదివారం | ఉ08.30-9.32వ | | విదేశీవ్యవహారాలకు |
| 2014 మే 05 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 09 | శుక్రవారం | ఉ.9.15.10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 10 | శనివారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 11 | ఆదివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 12 | సోమవారం | ఉ.09.15-10.10వ | | విదేశీ వ్యవహారాలకు |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 మే 15 | గురువారం | ఉ.9.30–10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 17 | శనివారం | ఉ.10.10–11.05వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 19 | సోమవారం | ఉ.9.00–10.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 21 | బుధవారం | ఉ.10.45–11.10 వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 23 | శుక్రవారం | ఉ.08.20–10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మే 24 | శనివారం | ఉ.10.45–11.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 26 | సోమవారం | ఉ.06.00–06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మే 31 | శనివారం | ఉ.09.15–10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 02 | సోమవారం | ఉ.9.10–10.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూన్ 04 | బుధవారం | ఉ.11.02–11.39వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 05 | గురువారం | ఉ.11.00–11.45వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 08 | ఆదివారం | ఉ.07.45–08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూన్ 09 | సోమవారం | ఉ.09.30–10.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 11 | బుధవారం | ఉ.09.45–10.55వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూన్ 14 | శనివారం | ఉ.07.45–8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 15 | ఆదివారం | ఉ.06.00–6.55వ | | విదేశీ వ్యవహారాలకు |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 జూన్ 18 | బుధవారం | ఉ.09.25-10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 19 | గురువారం | ఉ.10.55-11.30వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 22 | ఆదివారం | ఉ.08.30-9.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూన్ 25 | బుధవారం | ఉ.10.45-11.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూన్ 29 | ఆదివారం | ఉ.8.30-9.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూన్ 30 | సోమవారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూలై 02 | బుధవారం | ఉ.08.10-09.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూలై 03 | గురువారం | ఉ.10.54-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూలై 10 | గురువారం | ఉ.08.30-09.31వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూలై 13 | ఆదివారం | ఉ.11.00-11.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూలై 14 | సోమవారం | ఉ.08.30-09.30వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూలై 16 | బుధవారం | ఉ.08.30-9.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూలై 17 | గురువారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూలై 18 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జూలై 21 | సోమవారం | ఉ.09.30-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జూలై 23 | బుధవారం | ఉ.06.00-06.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 జూలై 27 | ఆదివారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఆగస్టు 01 | శుక్రవారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 01 | శుక్రవారం | ఉ.06.10-07.10 వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఆగస్టు 02 | శనివారం | ఉ.07.32-08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 03 | ఆదివారం | ఉ.09.30-10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 06 | బుధవారం | ఉ.10.45-11.24వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 07 | గురువారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 08 | శుక్రవారం | ఉ.09.30-10.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 09 | శనివారం | ఉ.10.32-11.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఆగస్టు 17 | ఆదివారం | ఉ.6.10-07.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఆగస్టు 20 | బుధవారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఆగస్టు 23 | శనివారం | ఉ.10.32-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 సెప్టెంబరు 01 | సోమవారం | ఉ.09.01-9.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 సెప్టెంబరు 04 | గురువారం | ఉ.10.54-11.25వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 సెప్టెంబరు 05 | శుక్రవారం | ఉ.9.15-10.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 సెప్టెంబరు 07 | సోమవారం | ఉ.07.45-8.20వ | | విదేశీ వ్యవహారాలకు |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 సెప్టెంబరు 10 | బుధవారం | ఉ.11.10-11.45వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 సెప్టెంబరు 13 | శనివారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 సెప్టెంబరు 18 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 సెప్టెంబరు 19 | శుక్రవారం | ఉ.7.45-8.42వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 సెప్టెంబరు 20 | శనివారం | ఉ.9.40-10.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 సెప్టెంబరు 27 | శనివారం | ఉ.08.10-09.00వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 సెప్టెంబరు 29 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 అక్టోబరు 01 | బుధవారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 అక్టోబరు 04 | శనివారం | ఉ.10.32-11.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 అక్టోబరు 05 | ఆదివారం | ఉ.07.45-08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 అక్టోబరు 06 | సోమవారం | ఉ.06.10-7.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 అక్టోబరు 09 | గురువారం | ఉ.08.30-9.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 అక్టోబరు 10 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 అక్టోబరు 11 | శనివారం | ఉ.06.00-06.50 | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 అక్టోబరు 15 | బుధవారం | ఉ.09.15-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 అక్టోబరు 18 | శనివారం | ఉ.10.32-11.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2014 అక్టోబరు 19 | ఆదివారం | ఉ.10.45–11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 అక్టోబరు 30 | గురువారం | ఉ.09.15–10.11 వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 నవంబరు 02 | ఆదివారం | ఉ.09.45–10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 నవంబరు 12 | బుధవారం | ఉ.10.45–11.24వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 నవంబరు 14 | శుక్రవారం | ఉ.08.30–9.30వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 నవంబరు 20 | గురువారం | ఉ.09.15–10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 నవంబరు 23 | ఆదివారం | ఉ.08.00–8.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 నవంబరు 28 | శుక్రవారం | ఉ.09.15–10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 డిసెంబరు 01 | సోమవారం | ఉ.6.00–06.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 డిసెంబరు 04 | గురువారం | ఉ.09.45–10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 డిసెంబరు 17 | బుధవారం | ఉ.09.40–10.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 డిసెంబరు 31 | బుధవారం | ఉ.09.15–10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జనవరి 01 | గురువారం | ఉ.07.45–8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జనవరి 12 | సోమవారం | ఉ.09.45–10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జనవరి 16 | శుక్రవారం | ఉ.09.15–10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 జనవరి 18 | ఆదివారం | ఉ.07.45–08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2015 జనవరి 21 | బుధవారం | ఉ.09.40-10.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జనవరి 22 | గురువారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 జనవరి 29 | గురువారం | ఉ.09.25-10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఫిబ్రవరి 01 | ఆదివారం | ఉ.08.00-8.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఫిబ్రవరి 09 | సోమవారం | ఉ.6.00-06.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఫిబ్రవరి 11 | బుధవారం | ఉ.09.40-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఫిబ్రవరి 14 | శనివారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఫిబ్రవరి 15 | ఆదివారం | ఉ.07.45-08.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 ఫిబ్రవరి 19 | గురువారం | ఉ.09.25-10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఫిబ్రవరి 23 | సోమవారం | ఉ.6.00-06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2015 ఫిబ్రవరి 28 | శనివారం | ఉ.10.32-11.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మార్చి 01 | ఆదివారం | ఉ.08.00-8.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మార్చి 02 | సోమవారం | ఉ.6.00-06.50వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2015 మార్చి 07 | శనివారం | ఉ.10.32-11.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |

శంభో మహాదేవ

# నవగ్రహ సంచార భాష్యాలు-2014-2015

- తిరుమలకు పోటెత్తనున్న భక్తజనం.
- అమెరికా ఆర్థిక స్థితి దివాళా తీస్తుందని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో ఈ సంవత్సరం కూడా మార్పులేదు.
- ప్రవాస భారతీయులకు కష్టాలు.
- భారతదేశానికి పాకిస్థాన్ కన్నా నిజమైన శత్రువు చైనా అని ఋజువగుతుంది.
- ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడులకు ప్రకృతి భీభత్సాల వల్ల నష్టం.
- ఆంధ్రప్రదేశ్ (సీమాంధ్ర) లో నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం.
- రవాణా ఛార్జీలు ఎంత పెంచినా ఆర్.టి.సి.కి. స్థిరత్వం రాదు.
- అమెరికాలో రిపబ్లికన్లు-డెమోక్రాట్స్-బాహా-బాహీ పరువు పోతుంది.
- ఇది రాజకీయ వలసల సంవత్సరం-గతంలో చెప్పిన - ఈ ఫలితంలో మార్పు లేదు.
- ఆంధ్రప్రదేశ్ ఆరని రావణకాష్టం. (నవంబరు 2013 నుండే ఈ ఫలితం వర్తిస్తుంది)
- జలభీభత్సాలు-మానవ శక్తికి పెనుసవాలుగా నిలుస్తాయి.
- సిరియాను ఏమీ చేయలేని అమెరికా. సిరియాలో పరిస్థితులు గతంలో మాదిరిగానే ఉంటాయి.
- పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు ముషార్రఫ్‌కు కష్టకాలం.
- సాంకేతిక విద్యాలయాలు బోసిపోతాయి. నిరుద్యోగం అధికమగుతుంది.
- ముడిచమురు ధర పెరుగుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ స్థిరంగా ఉంటుంది. (2013 కంటే నయం)
- బ్రిటన్ ఆర్థిక స్థితి దివాలా తీస్తుంది.
- తీవ్రవాదుల అడ్డా - హైదరాబాదు.
- చైనాకు ప్రకృతి గుణపాఠాలు, వరదలు, జలభీభత్సాలు, భూకంపం. దక్షిణ అమెరికాలో ప్రకృతి విలయతాండవం.
- రాబోయే ఎన్నికల్లో పలువురు కేంద్రమంత్రుల పరాజయం.
- వివాదాలు, తగాదాలు-ప్రాంతీయ విద్వేషాలు-భౌతిక దాడులు ఇదే తెలుగువారి భవిష్యత్తు.
- నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి-కరెంటు ఛార్జీల మోత.
- ఇరకాటంలో సామాన్యుడు. కూరగాయల ధర పెరుగుదల మరింత పెనుభారం.
- దుబాయ్‌లో కొత్త ఆంక్షలు-గతంలో మాదిరి వెళ్ళడానికి అవకాశం లేదు.
- హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఢమాల్. (వరంగల్ జిల్లాలో రియల్ ఎస్టేట్ బాగుంటుంది.)

- ⇨ క్రీడలలో ఆంధ్రప్రదేశ్ సంచలనాలు.
- ⇨ టీం ఇండియా విజయపరంపర వరల్డ్ నెంబర్‌వన్.
- ⇨ సముద్ర మధ్య దీవులకు యమగండకాలం.
- ⇨ తిరుమల భక్తులపై ఆంక్షలు ఎక్కువ అవుతాయి.
- ⇨ ప్రపంచ వ్యాపితంగా ఈ సంవత్సరం సముద్రం వల్ల ఉపద్రవాలు అధికంగా సంభవిస్తాయి. నౌకలు మునిగిపోవడం – తీరప్రాంతాలు నష్టపోవడం, ఓడరేవులకు సంకటకాలం సంభవం.
- ⇨ కేరళలో కాంగ్రెస్‌కు చుక్కెదురు.
- ⇨ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లకు పొంచి ఉన్న జల భీభత్సకాండ. ఈ సంవత్సరం కూడా పాకిస్థాన్‌లో అంతర్గత నరమేధాలు – శాంతి భద్రతలు అదుపులోకి రావు. రక్త చరిత్ర పునరావృతం.
- ⇨ ఎ.ఐ.డి.యంకె అధినేత్రి కుమారి జయలలిత గ్రహస్థితి బాగుంది. (భద్రతాపరమైన జాగ్రత్తలు అవసరం.)
- ⇨ పురచ్చి, తలైవి జాతకంలో రాజయోగం నడుస్తుంది – కేంద్ర రాజకీయాలలో కీలకపాత్ర.
- ⇨ రూపాయి అంతర్జాతీయ మార్కెట్‌లో నిలద్రొక్కుకుంటుంది.
- ⇨ సుగంధద్రవ్యాల ధరలు పెరుగుతాయి. 2014 మార్చి నుండి నవంబరు వరకు తదుపరి 2015 మార్చివరకు ఉన్న ధరమీదే కొద్దిగా పెరుగుతాయి.
- ⇨ విరాట్‌కోహ్లీ (క్రికెటర్) విశ్వరూపం–ధోనీకి వారసుడిగా ఎదుగుతాడు.
- ⇨ హిమాలయ పర్వతప్రాంతము–పరిసరములు కంపించును (భూకంపం).
- ⇨ వై.యస్.ఆర్.సి.పి.లోకి భారీ వలసలు.
- ⇨ ఢిల్లీలో భారతీయ జనతాపార్టీ విజయం.
- ⇨ రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం.
- ⇨ దేశ వ్యాపితంగా కాంగ్రెస్‌కు క్షీణదశ–గతసంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
- ⇨ కాంగ్రెస్ పార్టీకి సీమాంధ్రలో ఎదురుపోటు–తెలంగాణాలో వెన్నుపోటు.
- ⇨ యు.పి.ఎ. కూటమి గ్రహగతులు బలహీనంగా ఉన్నాయి.
- ⇨ నేరాల సంఖ్య పెరుగుతుంది–వైట్‌కాలర్ నేరాలు అధికమగుతాయి.
- ⇨ స్త్రీల మీద కామాంధుల అత్యాచారాలు పెరుగుతాయి. "నిర్భయ చట్టం" నిబద్ధత?
- ⇨ 2014 ఎన్నికల్లో ఏర్పడే "లోక్‌సభ" పూర్తికాలం ఉండదు.
- ⇨ దొంగస్వామీజీలు అధికం అవుతారు. వాళ్ళ ఆగడాలకు అంతులేకుండా పోతుంది. నకిలీ రాళ్లు, వజ్రాలు అమ్మేవాళ్లు అధికం– ప్రజలు వీళ్ళనే నమ్ముతారు.
- ⇨ రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి చెందిన వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారుతాయి.
- ⇨ కెన్యాలో తీవ్రవాద కార్యకలాపాలు.
- ⇨ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరాకాష్టకు చేరుతుంది.

- ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాలకు మహర్దశ రాబోతోంది.
- ధోనీపై విమర్శలు వస్తాయి – సురేష్‌రైనాకు ప్రతికూల కాలం.
- రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు – అధికారాలు మారతాయి.
- తెలుగు చలనచిత్ర పరిశ్రమకు అగ్నిపరీక్షాకాలం.
- క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- రోహిత్ శర్మ, సురేష్‌రైనా, అశ్విన్, అంబటి రాయుడు రాణిస్తారు. ఇషాంత్ శర్మ టీమ్‌కు బరువు.
- ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు – జాత్యహంకారానికి ప్రతీకలు.
- థాయ్‌లాండ్, ఇండోనేషియా – సుమత్రా దీవులకు, ఫిలిప్పీన్ దీవులకు ప్రకృతి వైపరీత్యాలు.
- సరిహద్దులో యుద్ధ వాతావరణం–పాకిస్తాన్ సైనికుల దురాగతాలు మితిమీరతాయి.
- పాకిస్తాన్ ప్రేరిత తీవ్రవాదులు–విధ్వంసం సృష్టిస్తారు.
- పాకిస్తాన్ విషయంలో భారత్ కీలకమైన నిర్ణయం తీసుకుంటుంది.
- శిఖర్ ధావన్, యువరాజ్‌సింగ్‌లు క్రికెట్‌లో చక్కగా రాణిస్తారు.
- శ్రీలంకతో – చైనా చెలిమి భవిష్యత్‌లో భారత్‌కు పెనుసంకటం.
- బయట ప్రపంచానికి తెలియకుండా విష సంస్కృతితో కూడిన సంపన్న సమాజం క్రమంగా విస్తరిస్తుంది. ఈ విష సంస్కృతి దేశం పాలిట పెను సమస్యగా మారుతుంది. (డ్రగ్స్)
- సరిహద్దులలో ఉద్రేకపూరిత వాతావరణం – భారత్ జవాన్లకు అగ్నిపరీక్ష.
- పాకిస్థాన్‌కు ప్రపంచ వ్యాపితంగా అప్రతిష్ట – ఆఫ్ఘనిస్థాన్ వల్ల పెనుసంకటం.
- అరిచి కేకలు బెట్టినా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టరు, కంపెనీలు పెట్టరు – తమిళనాడుకు మహర్దశ.
- బెంగుళూరుకు అష్టలక్ష్మీ వైభవం.
- మహానగరాల్లో ఉగ్రవాదుల కార్యకలాపాలు ముందుగానే బయటపడతాయి.
- 2014 లోక్ సభ ఎన్నికల్లో తమిళనాడులో ఎ.ఐ.ఎ.డి.యం.కె అప్రతిహత విజయం.
- గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీకి ప్రపంచ ప్రఖ్యాతి లభిస్తుంది.
- సిరియాని వీడని దుస్సంఘటనలు.
- సుమత్రా దీవులకు ఇండోనేషియాకు తొలగని ముప్పు. ప్రకృతి వైపరీత్యాలు– పునరావృతమవుతాయి.
- బంగారం ధర హెచ్చుగానే ఉంటుంది. చెప్పుకోదగ్గ స్థాయిలో బంగారం ధర పడిపోదు.
- వెండి ధర వెనక్కి, ముందుకు.
- మన్మోహన్ సింగ్ గ్రహస్థితి బాగా లేదు. (2013 నవంబరు నుండే)
- హిందీ చనలచిత్ర నటుడు సంజయ్‌దత్‌కు ఊరట లభిస్తుంది.

- ➩ దేశవ్యాపితంగా బి.జె.పి. కూటమి బలం పెరుగుతుంది.
- ➩ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ చరిత్ర పరిసమాప్తం.
- ➩ సీమాంధ్రలో వై.యస్.ఆర్.సి.పి.కి జనాదరణ.
- ➩ తెలంగాణలో టి.ఆర్.యస్. ముందంజ, రెండో స్థానంలో కాంగ్రెస్.
- ➩ నితీష్‌కుమార్ జాతకంలో రాజయోగం నడుస్తుంది. పరిపాలనా దక్షుడిగా మంచి ఖ్యాతి.
- ➩ పురుగు మందులు–పంటలను నాశనం చేసే పురుగులకు కీటకాలకు అదనపు బలం.
- ➩ కోడిగుడ్ల ధర పెరిగినా! వ్యాపారస్తులకు లాభం రాదు.
- ➩ కొత్త బౌలర్లు–భారత్ టీంకు ఆశాకిరణాలు.
- ➩ మద్యం కోసం రక్తదానం (అమ్మకం) పుణ్యమా? కలియుగ ధర్మమా?
- ➩ వాహనాలు కొనేవాళ్లు లేక దిక్కుతోచని స్థితి.
- ➩ థాయ్‌లాండ్ ఆర్థిక స్థితి వెనుకంజ.
- ➩ నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ ఊహించని ఇబ్బందులకు గురి చేస్తుంది.
- ➩ సీమాంధ్రలో బంజరు భూములు బంగారు భూములు అవుతాయని గతంలో చెప్పిన ఈ జోస్యంలో మార్పు లేదు.
- ➩ వాతావరణ వివరాలు, అంచనాలు – వాతావరణ కేంద్రాల పరువు తీస్తాయి.
- ➩ మత సంబంధమైన నాయకులు అధికమవుతారు.
- ➩ క్షత్రియులు–వెలమ దొరల ప్రాధాన్యం పెరుగుతుంది.
- ➩ చావడానికి రోగమే కారణం కానక్కరలేదు. హాస్పిటల్స్‌లో ఇచ్చే బిల్లు చాలు.
- ➩ కోడి పందాలు అధికమవుతాయి – కాపురాలు విధ్వంసం.
- ➩ కోడి పందాలు ఆడిన వాళ్ళకు కోడి ఈకలు, పట్టుకున్న పోలీసులకు నోట్ల కట్టలు.
- ➩ గంజాయి సాగులో అత్యంత పురోగతి–వాడకంలోను అధిక పురోగతి.
- ➩ అపారమైన భూనిక్షిప్త ఖనిజ, బొగ్గు సంపద–ఆంధ్రప్రదేశ్‌కు – దేశంలోనే అగ్రస్థానం. ఇది కుజ, రాహువుల శుభయోగం–శనిగ్రహం ప్రసాదించిన సంపద.
- ➩ బలవంతపు శాకాహారం తప్పదు. ( భారత్, మరిన్ని దేశాలు)
- ➩ పోస్టల్ ఓట్లు కీలకం అవుతాయి.
- ➩ పాతరోగాలు విజృంభిస్తాయి – పక్షిసంపదకు యమగండకాలం.
- ➩ గంజాయి తాగే వాళ్ళ కన్నా – పట్టుకున్న వాళ్ళకు మత్తు, మజా ఎక్కువ.
- ➩ పేకాట ఆడిన వాళ్లకు కౌంట్ – పట్టుకున్న పోలీసులకు డీల్ (2014).
- ➩ పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకునే పరిస్థితి రావచ్చు.
- ➩ రక్షణలేని స్మశానాలు–భద్రతలేని పిశాచాలు (ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ లీలలు)
- ➩ సమస్యలు లేని చోట సమస్యలు సృష్టించడానికి మతం తిరుగులేని ఆయుధం అవుతుంది.
- ➩ నకిలీ నాణెముల ముందు – అసలు నాణెముల సిగ్గుబోతుంది.
- ➩ అవినీతి పిశాచాల స్మశానం – స్విస్ బ్యాంక్.

- ➪ రంగురాళ్ళ గుట్టల వెనుక ఉన్న రాజకీయ స్వరూపాలు బహిర్గతం.
- ➪ జన్మజాతకంలో కుబేరయోగం ( ధనయోగం ) లేకపోయినా ఫర్వాలేదు, అవినీతి యోగం ఉంటే చాలు.
- ➪ బియ్యం ధర పెరుగుతుంది. అపరాల ధర పెరుగుతుంది – 2014.
- ➪ ప్రింటింగ్ ఖర్చులు, కాగితం ధర బాగా పెరుగుతుంది.
- ➪ కుల, మత వర్గ, ప్రాంతీయ బేధాలు పరాకాష్టకు చేరుతాయి.
- ➪ జనులకు విశేషమైన ఇబ్బంది కలుగుతుంది.
- ➪ స్త్రీలు రాజకీయాల్లో, క్రీడా, సాంస్కృతిక వైజ్ఞానిక రంగాల్లో గొప్పగా రాణిస్తారు.
- ➪ సంవత్సర మధ్యకాలం నుండే తెలుగు చలన చిత్ర పరిశ్రమకు గడ్డుకాలం.
- ➪ ప్రచండకాలం – ఫిబ్రవరి నుండే ఎండలు.
- ➪ భారత్‌కు చైనాతో తప్పని చొరబాటు తిప్పలు.
- ➪ పోలీస్ అక్రమాలను తలదన్నే విధంగా రెవెన్యూ అవినీతి.
- ➪ తీర్పులు వెలువరించడంలో పరిధులు దాటనున్న న్యాయవ్యవస్థ.
- ➪ నానో టెక్నాలజీ అభివృద్ధి చెందే సంవత్సరం ఇది.
- ➪ హిమాలయ పర్వతాలకు ముప్పువాటిల్లే ప్రమాదం పొంచి ఉంది.
- ➪ కొత్తపుంతలు తొక్కనున్న వరి వ్యవసాయం.
- ➪ ఎరువులు, విత్తనాలు రైతు కొనలేని స్థాయికి పెరుగుతాయి.
- ➪ ప్రపంచదేశాలలో మాతా అమృతానందమయి కీర్తి.
- ➪ భారత్, భూటాన్ చెలిమి వికసించే సంవత్సరం ఇది.
- ➪ పాలకత్తిలకు పాలు పడే పాపాల భైరవులు పట్టుబడతారు.
- ➪ విదేశీ పెట్టుబడులు వివాదాస్పదంగా మారతాయి. (రక్షణ రంగంలో)
- ➪ మహిళలకు అనుగుణంగా రానున్న మరిన్ని చట్టాలు, సవరణలు.
- ➪ చైనాతో కొనసాగనున్న సరిహద్దు వివాదం (మరింత ముదురుతుంది).
- ➪ స్వైన్‌ఫ్లూను పోలిన మరోకొత్త వైరస్.
- ➪ వికసించనున్న యు.పి.ఎ. ఆర్థిక సంస్కరణలు.
- ➪ మన్మోహన్ సింగ్ ఆర్థిక ప్రణాళికలపై విమర్శల వెల్లువ.
- ➪ విదేశీ పెట్టుబడులకు ఆంధ్రలో అన్నీ అవరోధాలే.
- ➪ స్వల్పంగా తగ్గనున్న పప్పుధాన్యాలు, పెరగనున్న నూనె సంబంధిత గింజలు.
- ➪ న్యాయ వ్యవస్థ, మీడియా వ్యవస్థ హోరాహోరీ.
- ➪ స్వలాభం కోసం జాతి దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టే జాతి ద్రోహులు పట్టుబడతారు.
- ➪ మధ్యప్రదేశ్‌లో బి.జె.పి.కి అధికంగా పార్లమెంట్ స్థానాలు.
- ➪ ఉత్తరప్రదేశ్‌లో గతంలో కంటే బలం పుంజుకోనున్న బి.యస్.పి.
- ➪ కుక్క కాటుకు చిరునామా పల్లెటూర్లు కాదు భాగ్యనగరి నడిబొడ్డు.
- ➪ సమర్థుడైన ప్రధానిగా జిన్‌సింగ్‌కు చైనా జేజేలు.
- ➪ శనిగ్రహ మహిమలు, శని పూజలు, హోమాలు ఎక్కువవుతాయి. అందరికన్నా అనుగ్రహం చూపించేది శనిగ్రహమేనని భక్తులకు అవగతం అవుతుంది.

- ➩ జయనామ సంవత్సరంలో ప్రకృతి సమతుల్యంగా ఉంటుంది.
- ➩ చేప ప్రసాదానికి తిమింగలం ముప్పు ఆదరణ తగ్గుతుంది.
- ➩ పాక్ న్యాయశాఖామంత్రి జాహిద్‌కు భద్రతాపరమైన చిక్కులు.
- ➩ మూలకణ బ్యాంక్‌లను నెలకొల్పటంలో విపరీతమైన పోటీ.
- ➩ సర్వజనులు గోమాతను పూజించండి. భూమి మీద ఉత్పాతాలను నివారించండి.
- ➩ పాక్ దురాక్రమాలలో సరిహద్దుల్లో నిత్యఘర్షణలు.
- ➩ కేరళలో ముళ్ళ వెరియాల్ నదికి వరదలు.
- ➩ సైనికుల ముసుగులో పాకిస్థాన్ ఉగ్రవాదుల ఆగడాలు.
- ➩ అక్రమ రవాణా జాబితాలు బంగారం, ఎర్రచందనం, ప్రక్కనే ఇసుక.
- ➩ మాంసంలో కల్తీ ఈ సంవత్సరం విలయం సృష్టిస్తుంది.
- ➩ లాబీయింగ్‌ను చట్టబద్ధం చేసే దిశగా అడుగులు.
- ➩ సెల్‌ఫోన్ రంగంలో లూమియా 926 సరికొత్త సంచలనం.
- ➩ శకటాసురుడు, మహిషాసురుడు కోవలో ఇసుకాసురులొస్తారు.
- ➩ క్యాన్సర్ వ్యాధి నివారణకు నూతన వైద్య విధానాలు ఆవిష్కరింపబడతాయి.
- ➩ సంచలనం కానున్న ఎర్రచందనం స్మగ్లింగ్‌లు అటవీ అధికారుల పాత్ర వివాదాస్పదం అవుతుంది.
- ➩ ఇసుక మాఫియా దందాలు శృతి మించుతాయి.
- ➩ గల్ఫ్ దేశంలో తెలుగువారి అగచాట్లు – చేష్టలుడిగిన ప్రభుత్వం.
- ➩ ఉల్లి, పల్లీకి ఈ సంవత్సరం కూడా అగచాట్లే !
- ➩ ఇది భాగ్యనగరమా అభాగ్యనగరమా (ఆగని ఉగ్రవాద దాడులు).
- ➩ భారీ ఎరువుల కుంభకోణానికి ఎ.పి.లో తెరలేస్తుంది.
- ➩ కొనసాగనున్న ఇస్రో ఘనత. (ఇస్రో ముప్పైన్నెల విజయాలు)
- ➩ మిర్చి మంట – ఉల్లిపాయ ఘాటు ఈ సంవత్సరంలో కూడా తప్పవు.
- ➩ సంచుల్లో డబ్బులు జేబుల్లో కూరగాయలు – జయవైశిష్ట్యం.
- ➩ అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి ఇదీ తెలుగు రైతుల పరిస్థితి.
- ➩ కాంగ్రెస్ పార్టీలో వికటించనున్న విభజన ప్రక్రియ.
- ➩ చైనా ఆక్రమిత టిబెట్‌లో విపరీత భూప్రకంపనలు–జననష్టం, ఆస్తి నష్టం.
- ➩ ఈసారి ఎన్నికలు నిజంగా “సంకుల” సమరమే!
- ➩ ఇరాన్‌లో ప్రకృతి విలయతాండవం, భూకంపాలు.
- ➩ ఇజ్రాయిల్, పాలస్తీనాలలో మతఘర్షణలు తారా స్థాయికి చేరతాయి.
- ➩ పసుపు, అల్లం ధరలకు గిట్టుబాటు ఉంటుంది. (రైతులకు ఊరట)
- ➩ గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడి గ్రహస్థితి బాగుంది. (గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పులేదు.)
- ➩ తమిళనాడులో విషాధ సంఘటనలు.
- ➩ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో కుంభకోణాలు బట్టబయలవుతాయి.
- ➩ పెద్ద పండుగలు – పెద్దగండాలు భాగ్యనగరంలో పరిస్థితి.

- సింగపూర్, హాంగ్‌కాంగ్, మలేషియాల్లో ప్రకృతి వైపరీత్యాలు.
- వైద్య వ్యాపారాలు విషమిస్తాయి. రోగుల పట్ల కనికరం లేని వైద్యులు.
- గోపూజకు ప్రాధాన్యత లభిస్తుంది. పంచామృతాలకు గిరాకీ.
- మతకల్లోలాలకు ఆజ్యం పోసే శక్తులు పెచ్చరిల్లుతాయి. తస్మాత్ జాగ్రత్త.
- ఎక్సైజ్ కౌన్సిల్ టాక్స్ శాఖలలో సొరచేపలు, తిమింగలాలు.
- అవినీతి నిరోధక శాఖలో 'నీతి' నేతిబీరకాయే.
- పసిఫిక్ మహాసముద్రంలో భారత నౌకాదళం పాగా.
- పాప భీతిలేని ఘోరమైన ఆహార కల్తీదారులు అవతరిస్తారు.
- వడ్డీ వ్యాపారుల చేతులలో రైతులు విలవిల.
- ఇరాక్, లిబియాలో ఇక నిత్య రావణకాష్టాలే.
- సాంప్రదాయ, ఉన్నత కుటుంబీకుల పిల్లలు చోరులుగా మారే వింతపోకడలు.
- వికలాంగుల నిరసనలు జోరందుకుంటాయి.
- అగ్రరాజ్యం అమెరికా చేతిలో కీలుబొమ్మలుగా మారనున్న లిబియా, ఇరాక్, ఆఫ్ఘన్ దేశాలు.
- ఉల్లిధర ఘాటు తగ్గుతుంది.
- అహింసా వాదుల అగ్రరాజ్యం మయన్మార్‌లో హింసా జ్వాలలు.
- రాష్ట్రంలో ప్రధాన నగరాలలో కిడ్నాపులు, సంచలనం కలిగిస్తాయి.
- యువకులలో నేర ప్రవృత్తి అధికమవుతుంది.
- ఛత్తీస్‌ఘడ్‌లో బి.జె.పి. విజయం.
- ఫిలిప్పీన్ దీవులకు ప్రతికూలకాలం.
- కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం.
- ఎన్.డి.ఏ. కూటమి గ్రహగతులు అనుకూలంగా ఉన్నాయి.
- 2013 – 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో బి.జె.పి విజయం.

**ఏ వ్యక్తి జాతకం నందు ఆయుః ప్రమాణం పరిశీలించలేదు.**


**మీరు మరిన్ని జరగబోవు సంఘటనలు తెలుసుకోవాలంటే శుభతిథి పెద్ద పంచాంగము మరియు WWW. MULUGU.COM చూడండి.**

## పేరులోనే పెన్నిధి

జాతకాన్ని బట్టి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. పేరును బట్టి జాతకం ఉండదు. జాతకాన్నిబట్టి పేరు ప్రఖ్యాతులు, జీవితం నడుస్తాయి. మీ జాతకాన్ని అనుసరించి మీ పేరును సరిచేసుకోండి. చిన్నపిల్లలకు (పుట్టిన శిశువులకు) జాతకాన్ని బట్టి పేరు నిర్ణయించండి. ఉపనయనం, వివాహం సందర్భంగా పేరు మార్చుకునే సాంప్రదాయం ఉంది. జాతకాన్ని బట్టి పేరు మార్చుకోండి. జీవితాన్ని సుఖమయం చేసుకోండి.

**WWW. MULUGU.COM** చూడండి. **M.N.M.INSTITUTE**


## రాహు కేతువులు సమస్త ప్రభావాలు




11 సంవత్సరముల పరిశోధనాత్మక గ్రంథం. ఊబకాయానికి, విదేశీ యానానికి, విదేశీ నివాసానికి, విదేశీ ద్రవ్య లాభానికి విశేష కారకుడైన రాహువు తంత్ర విద్యలకు, మోక్ష విద్యలకు అవధూత స్థితికి స్థిరమైన వైరాగ్యానికి కారణమైన కేతువు గురించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో సంఘటనలుగా వ్రాయడం జరిగింది. జీవితంలో వచ్చే అనేక ఆటుపోట్లకు రాహుకేతువులే కారణ మవుతున్నారు. అట్టి రాహు కేతువుల దుష్ప్రభావం నుండి ఉపశమనం పొందడానికి కావలసిన శాంతి ప్రిక్రియలు వివరంగా వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ నిత్య జీవితంలో ఎంతో కొంత ఉపకరించే ప్రక్రియలు ఇందులో పొందుపరచబడినాయి.

**వెల : రూ.100/-**


## శుక్రుడు




గత 8 సంవత్సరాలుగా శ్రీశైలంలోని మా ఆశ్రమమైన యమ్.ఎన్.యమ్. ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ & డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ శుక్రుడు గ్రహం గురించి పరిశోధించి ఈ గ్రంథం వ్రాయటం జరిగింది. వివాహ, వైవాహిక జీవితానికి, జీవితంలో సౌఖ్యానికి, విలువైన సుఖవంతమైన జీవితానికి ఈ అందమైన శుక్రగ్రహమే కారణం. దీనిని 'మార్నింగ్ మూన్' అని కూడా అంటారు. అట్టి శుక్ర గ్రహ అనుగ్రహం లభించటానికి కావలసిన శాంతి ప్రక్రియలు వివరంగా సామాన్య మానవులను అర్థమయ్యేలా వ్రాయటం జరిగింది. ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో ఎంతో కొంత ఉపకరించే ప్రక్రియలు ఇందులో పొందుపరచ బడినాయి.

**వెల : రూ.45/-**

## కుజుడు (అంగారకుడు)




**భూమి పుత్రుడిగా వర్ణించబడుతున్న కుజుడు శక్తివంతమైన గ్రహము. కుజగ్రహం ఇచ్చే ఫలితాలు సంపూర్ణంగా తెలియపరిచే గ్రంథం.**

**వెల : రూ. 45/-**

**ములుగు వారి పంచాంగములు,**

**పై గ్రంధములు కొరకు ....**

## వి.జి.యస్. పబ్లిషర్స్

# 5-6-59/3, ఫస్ట్‌ఫ్లోర్, తమ్మిన కృష్ణ స్ట్రీట్, సాయిరాం థియేటర్ దగ్గర,
విజయవాడ- 9. ఫోన్స్ : 2510202, 2512222. ఫ్యాక్స్ : 2515555